మీ ఆత్మీయులలో...స్నేహితులలో...
సన్నిహితులలో... ఎవరికైనా... ఎలాంటి
శుభ సందర్భమైనా
మీ హృదయపూర్వక
శుభాకాంక్షలు...
విజయభాను ద్వారా
అందించండి!
విజయభాను
# 9-3-17, PITHAPURAM COLONY , VISAKHAPATNAM-530 003
❖ Phone : 2564353, Fax : 0891-2569004

# విజయభాను


Star Facilities with Economic Price @999/-
Hotel VB Grand
Centrally located with good hospitality
9-3-17, Beside NH-5,
Opp. Automotive Manufacturers, Pithapuram Colony,
Visakhapatnam-3 ✆ : 07680-995759, 0891-2750555

విశాఖపట్నం, మంగళవారం 02-06-2020 VIJAYABHANU DAILY * VISAKHAPATNAM సంపుటి : 43 సంచిక : 229 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## కరోనాపై అజేయ పోరాటంలో
# గెలుపు మన వైద్యులదే...



### ప్రధాని మోదీ

బెంగళూరు : కరోనా వైరస్ సంక్షోభంపై ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ప్రసంగించారు. క్షయ మహమ్మారిని 2025 నాటికి దేశం నుంచి తరిమేయడానికి నిరంతరంగా కృషిచేస్తున్నామని తెలిపారు. కరోనాపై ముందుండి పోరాటం చేస్తున్న డాక్టర్లు, వైద్య సిబ్బంది, పోలీసులకు కోటి దేశీయ పీపీఈ కిట్ల ఉత్పత్తి ప్రారంభమైందని పేర్కొన్నారు. కరోనాపై పోరాటంలో ముందున్న వైద్యులు, ఆరోగ్య సిబ్బందిపై దాడులను ఈ సందర్భంగా ప్రధాని ఖండించారు. కరోనా వీరుల పట్ల హింస, దురుసు ప్రవర్తనను క్షమించబోమని తెలిపారు. దేశవ్యాప్తంగా 22 ఎయిమ్స్‌లను శరవేగంగా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. గత అయిదేళ్లలో పెద్ద సంఖ్యలో ఎంబీబీఎస్, పీజీ మెడికల్ సీట్లను అదనంగా పెంచామని వివరించారు. అలాగే, ప్రతి జిల్లాలకు ఓ పీజీ మెడికల్ కాలేజీని ఏర్పాటుచేయడానికి ప్రయత్నిస్తున్నట్టు పేర్కొన్నారు. మనలాంటి దేశాల్లో సరైన వైద్య సదుపాయాలు అవసరమని ప్రధాని నొక్కి వక్కాణించారు. కరోనా వైరస్‌పై దేశంలో ధైర్యంగా పోరాటం చేస్తోందని, ఇందులో వైద్యుల, కరోనా యోధుల కృషి ఎంతో ఉందన్నారు. టెలీ-మెడిసిన్‌లో

తరువాయి 2లో..

## ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటివారినైనా
# ఉపేక్షించేదిలేదు


### రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి కురసాల కన్నబాబు



విశాఖపట్నం : ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించబోమని వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి కురసాల కన్నబాబు హెచ్చరించారు. సోమవారం వి ఎం ఆర్ డి ఎ చిల్డ్రన్ ఎరీనాలో నివేశన స్థలాలు , పట్టణ, గ్రామీణ నీటి సరఫరా పై రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యులు విజయ సాయి రెడ్డి,జిల్లా కలెక్టర్ వినయ్ చంద్,ప్రభుత్వ విప్ బూడి ముత్యాలనాయుడు, పార్లమెంటు సభ్యులు

తరువాయి 2లో..

## ఢిల్లీ పర్యటనకు సీఎం జగన్
# అమిత్ షాతో భేటీ


(ఫైల్ ఫోటో)

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు.

దీనిలో భాగంగా కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షాతో సీఎం జగన్ భేటీ కానున్నారు. కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో రాష్ట్రంలో చేపట్టిన నివారణ చర్యలను, పెద్ద ఎత్తున నిర్వహించిన కరోనా పరీక్షల గురించి అమిత్ షాకు వివరించనున్నారు. లాక్‌డౌన్ కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమైన నేపథ్యంలో ఆయా అంశాలను కూడా అమిత్ షా దృష్టికి తీసుకురానున్నారు. వలస కూలీల తరలింపుతో పాటు రాష్ట్రానికి సంబంధించిన పలు విషయాలను వీరిద్దరు చర్చించనున్నారు. అలాగే కేంద్ర జలశక్తిమంత్రి గజేంద్ర షెకావత్‌ను కూడా సీఎం కలిసే అవకాశం ఉంది.

# జూలై 8న రాష్ట్రంలో 29 లక్షల ఇళ్ళపట్టాలు పంపిణీ

గ్రామీణ ప్రాంతంలో లే అవుట్ లు సిద్ధం

గోదావరి నుండి విశాఖకు తాగునీరు డిపిఆర్ కు ముఖ్యమంత్రి ఆదేశం - రాష్ట్రంలో మిడతల దండు లేదు

జిల్లా ఇన్‌ఛార్జ్ మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు

వార్త 4

భారత ప్రభుత్వం




కరోనా మహమ్మారి కారణంగా నష్టపోయిన రైతన్నలకు కేంద్ర ప్రభుత్వం...

- కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రాయితీపై రుణాలుగా ఇవ్వడానికి రెండు లక్షల కోట్ల రూపాయలు కేటాయించింది.
- ప్రధానమంత్రి కిసాన్ యోజన కింద మూడు విడతల్లో 2000 రూపాయల చొప్పున ఏడాదికి 6,000 రూపాయలు సహాయం అందిస్తోంది.
- లాక్ డౌన్ కాలంలో ఇప్పటి వరకూ 9.72 కోట్ల రైతు కుటుంబాలకు 19,457 కోట్లు వారి బ్యాంక్ ఖాతాలో జమ చేసింది.

రైతుల ఆదాయం పెంచేందుకు వ్యవసాయ మౌలిక వసతుల బలోపేతం

- వ్యవసాయ అవసరాల కోసం శీతల గిడ్డంగుల నిర్మాణం, నిర్వహణ, సరఫరా, పంపిణీ వ్యవస్థల బలోపేతానికి ఒక లక్ష కోట్ల రూపాయలతో ఒక పథకాన్ని ప్రారంభిస్తోంది.

రైతుల పంటలకు మెరుగైన ధరల విధానం

- రైతుల పంటలను సరైన గిట్టుబాటు ధరలకు అమ్ముకునేందుకు మంచి మార్కెట్ అవకాశాలు కల్పించడానికి వీలుగా వ్యవసాయ మార్కెట్ సంస్కరణలు తీసుకొచ్చింది. రైతులు ఇప్పుడు తమ పంటలను ఎక్కడైనా, మంచి ధరలకు అమ్ముకోవచ్చు.
- రైతుల పంటలకు మెరుగైన ధరలు వచ్చేలా నిత్యవసర వస్తువుల చట్టం, వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్ కమిటీ చట్టం / మండి చట్టాలకు సవరణలు తెస్తోంది.
- 10,000 కోట్ల రూపాయలతో 2 లక్షల అసంఘటిత సూక్ష్మ తరహా ఆహారతయారీ( ఫుడ్ ప్రాసెసింగ్) పరిశ్రమలకు ప్రత్యేక పథకం రూపొందించింది. దీని ద్వారా వారంతా తమ సొంత బ్రాండ్ విలువ పెంచుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది.

మత్స్యకారులకు...

- పిఎం మత్స్య సంపద యోజనలో భాగంగా రూ.20,000 కోట్లతో పథకం. ఈ పథకం ద్వారా సముద్ర, నదీ జలాల మత్స్యకారులకు పెద్ద ఎత్తున మేలు సమకూరనుంది.

పాడి రైతుల కోసం...

- పశు సంవర్ధక రంగం యొక్క పునరుత్తేజం కోసం రూ.15,000 కోట్లు నిధులు కేటాయించింది.

ఈ పోరాటంలో మీరు విజయం సాధిస్తే, మన దేశం కూడా విజయం సాధిస్తుంది !



" ఈ రోజు ప్రపంచం ఎదుర్కొంటున్న సంక్షోభం మనం ముందుకు వెళ్లవలసిన మార్గం చూపిస్తోంది - ఆత్మ నిర్భర్ భారత్ (స్వయం సమృద్ధ భారత్) "

- నరేంద్ర మోదీ, ప్రధానమంత్రి

మరింత సమాచారం కోసం సందర్శించండి - transformingindia.mygov.in/aatmanirbharbharat

davp 22112/13/0005/2021

## మూణ్నెళ్ల అనంతరం
# ఈసీ ప్రత్యక్ష భేటీ



న్యూఢిల్లీ: భారత ఎన్నికల సంఘం దాదాపు మూడు నెలల అనంతరం పూర్తిస్థాయిలో ప్రత్యక్షంగా భేటీ అయింది. ప్రధాన ఎన్నికల అధికారి, ఇద్దరు కమిషనర్లు భారత ఎన్నికల సంఘం కార్యాలయంలో సోమవారం సమావేశమయ్యారు. మార్చి నెలలో అమెరికా వెళ్లిన సీఈసీ సునీల్ అరోరా కరోనా లాక్‌డౌన్ కారణంగా అక్కడే చిక్కుకుపోయారు. దాంతో వీడియో కాన్ఫరెన్స్‌లతోనే ఇన్ని రోజులు ఎన్నికల సంఘం సమావేశమైంది.

ఇటీవలే భారత్‌కు తిరిగొచ్చిన సునీల్

తరువాయి 2లో..

# ఈ నెల 19న రాజ్యసభ ఎన్నికలు

న్యూఢిల్లీ : కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో వాయిదా పడ్డ రాజ్యసభ ఎన్నికలను తిరిగి నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సిద్ధమైంది. 18 రాజ్యసభ స్థానాల ఎన్నికలకు సోమవారం తేదీలను ప్రకటించింది. ఈనెల 19న ఉదయం 9 నుంచి 4 గంటల వరకు పోలింగ్ జరుపుతామని తెలిపింది. అదో రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్లు లెక్కింపు ప్రక్రియను పూర్తి చేసి ఫలితాలను ప్రకటిస్తామని సీఈసీ ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్‌లో 4 స్థానాలకు, గుజరాత్ 4, జార్ఖండ్ 2, మధ్య ప్రదేశ్ 3, మణిపూర్ 1, రాజస్తాన్ 3, మేఘాలయలో 1 స్థానానికి సీఈసీ ఎన్నికలు నిర్వహించనుంది. ఇక కరోనా వైరస్ వ్యాప్తి నేపథ్యంలో నిబంధనలను అనుసరిస్తూ ఎన్నికలను నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘం పేర్కొంది.

## 14 రకాల పంటలకు
# కనీస ధర పెంపు



న్యూఢిల్లీ : కరోనా వైరస్ నేపథ్యంలో లాక్‌డౌన్ కారణంగా ఇబ్బందులు పడుతున్న రైతులను ఆదుకునేందుకు కేంద్ర ప్రభుత్వ పలు కీలక నిర్ణయాలను తీసుకుంది. ఈ మేరకు సోమవారం జరిగిన కేంద్ర కేబినెట్ నిర్ణయాలను మంత్రి ప్రకాశ్ జవడేకర్ మీడియా ముందు వెల్లడించారు. ఆత్మ నిర్భర్ భారత్ పథకానికి రోడ్ మ్యాప్ రూపొందించామని తెలిపారు. కరోనా కారణంగా ఇబ్బందుల్లో కూరుకుపోయిన రైతులు, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ఆదుకోవాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు రైతులు, ఎంఎస్ఎంఈలను ఆదుకునేలా కీలక నిర్ణయాలు తీసుకున్నామని చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతంలో రైతులు, ఎంఎస్ఎంఈలది కీలక పాత్ర అని పేర్కొన్నారు.

మీడియా సమావేశంలో జవడేకర్ వివరాలను వెల్లడిస్తూ.. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ప్రత్యేక ప్యాకేజీ ద్వారా సరికొత్త అర్థాన్ని ఇచ్చాం. ఎంఎస్ఎంఈలను

తరువాయి 2లో..

# జిల్లాలో రూ. 84.74 కోట్లు పింఛను పంపిణీకి చర్యలు

## డీ.ఆర్.డీ.ఎ. పి.డి. ఎ.కళ్యాణ చక్రవర్తి



శ్రీకాకుళం : వై.ఎస్.ఆర్. పింఛను కానుక క్రింద జిల్లాలో రూ.84.74 కోట్ల పంపిణీకి చర్యలు చేపట్టడం జరిగిందని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథక సంచాలకులు ఎ.కళ్యాణ చక్రవర్తి తెలిపారు. సోమవారం ఉదయం నుండి పింఛనుల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, తెలిపారు. జిల్లాలోని వృద్ధ్యాప్య, వితంతు, చేనేత, డప్పు కళాకారులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకార, తదితర పింఛను లబ్ధిదారులకు వై.ఎస్.ఆర్. పింఛను క్రింద 3,57,416 మందికి రూ. 84.74 కోట్లు పంపిణీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఇందులో 1,65,128 మంది కి వృద్ధ్యాప్యపు పింఛను, 1,23,590 మందికి వితంతు పింఛను, 5,142 మందికి చేనేత పింఛనులు ,1355 మంది కల్లుగీత కార్మికులకు, 5942 మంది మత్స్య కారులకు, 10,166 మందికి ఒంటరి మహిళా పింఛను, 357 మంది ట్రెడినల్ కోబ్లర్స్ కు, ఒక్కొక్కరికి రూ. 2,250 ల చొ.న పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా 33,424 మంది విభిన్న ప్రతిభావంతులకు, 85 మంది ట్రాన్స్ జెండర్స్ కు, 1278 మంది డప్పు కళాకారులకు ఒక్కొక్కరికీ రూ. 3 వేలు చొ.న పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. 12,154 మందికి రూ. 500 చొ.న అభయ హస్తం పింఛనులు అందిస్తున్నామని, 234 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ. 10 వేల చొ.న, అంద చేస్తున్నట్లు తెలిపారు. 1915 మందికి మెడికల్ పింఛను క్రింద తలసేమియా వంటి వివిధ వ్యాధిగ్రస్తులకు పింఛనులు అందిస్తున్నట్లు తెలిపారు.

పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ కమీషనర్ల ఆధ్వర్యంలోను, గ్రామీణ ప్రాంతాలలో మండల అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో వాలంటీర్ల ద్వారా ఇంటింటికీ వెళ్ళి పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయానికి 3,36,292 మందికి సుమారు 94.09 శాతం పింఛనులను పంపిణీ చేసినట్లు పి.డి. తెలిపారు.

### అప్పన్న దర్శనం ఏర్పాట్లపై సిబ్బందితో

# ఈఓ ఎం.వేంకటేశ్వరరావు సమీక్ష



సింహాచలం: శ్రీ సింహాద్రి నాధుని ఆలయంలో లాక్ సడలింపులు నేపథ్యంలో జూన్ 8 తరువాత ఆలయం తెరిచేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారుఅందులో భాగంగా సిబ్బంది తో దేవస్థానం ఈ ఓ ఎం వేంకటేశ్వర రావు సాంకేతిక సిబ్బంది తో కరోనా వైరస్ దృష్టిలో పెట్టుకొని చేయ వలసిన తీసుకోవాల్సిన జాగ్రత్తలు పై సూచనలు చేశారుముందుగా భక్తులు దర్శనాలు కు ఎంతమంది వస్తారో అంచనా వేసి అందుకనుగుణంగా ఉచిత దర్శనాలు కు వక క్యూ లైన్ 100 రూ లు 300 రూ లకు చెరో క్యూ లైన్ ఏర్పాటు చేసి భక్తుని కి భక్తునికి మధ్య 6 అడుగులు దూరంలో వృతం ఏర్పాటు చేసి మరియు క్యూ లైన్ ప్రవేశం వద్ద డిస్ఎన్ఫెక్ట్ టన్నెల్ నిర్మించి మరియు ఫుట్ ఆపరేటడ్ స్టాండ్ సానిటైజర్ 12 నెం లు అంతే కాకుండా భక్తులకు అంతరాలయం దర్శనం నిషేధించారు భక్తులకు క్యూ లైన్ లో భక్తులు కాళ్ళు శుభ్రం చేసుకొనుటకు వాటర్ పైపులైన్ లు మరియు గంటకు 300 వందల మంది దర్శనం చేసుకొనే విధంగా స్లాట్ బుకింగ్ కొరకు అవసరమగు సాఫ్టువేర్ సిద్ధం చేయనున్నారు

ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు సాంకేతిక సిబ్బంది తదితరులు పాల్గన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

# మూణ్నెళ్ల అనంతరం ఈసీ ప్రత్యక్ష భేటీ

అరోరా.. స్వీయ నిర్బంధం పూర్తయిన అనంతరం తాజా సమావేశానికి హాజరయ్యారు. సీఈసీ అమెరికాలో ఉన్న సమయంలోనే మహారాష్ట్రలో మండలి ఎన్నికలపై నిర్ణయం తీసుకున్నారు. అయితే, కరోనా వ్యాప్తి కారణంగా ఈ ఎన్నికలు తొలుత వాయిదాపడ్డాయి. అనంతరం మహారాష్ట్ర శాసన మండ్లిలో ఖాళీగా ఉన్న 9 స్థానాల్కు తొమ్మిది మంది స్భ్యులే నామినేష్న్ దాఖ్లు చేయ్డంతో వీరంతా మే 14న ఏక్గ్రీవంగా ఎన్నిక్య్యారు. ఉద్ధ్వ ఠాక్రేతో పాటు శివ్సేన నుంచి నీలం గోర్హే, బీజేపీ నుంచి గోపీచంద్ పడల్కర్, ప్రవీణ్ దాట్కే, రంజీత్సింహ్ మోహితే పాటిల్, రమేష్ కరాద్, కాంగ్రెస్కు చెందిన రాజేష్ రాథోడ్, ఎన్సీపీకి చెందిన శశికాంత్ షిండే, అమోల్ మిట్కారి ప్రామ్ణ స్వీకారం చేశారు.

## 14 రకాల పంటలకు కనీస ధర పెంపు

ఆదుకునేందుకు రూ.50వేలకోట్లు ఈక్విటీ పెట్టుబడులకు అవకాశం కల్పిస్తున్నాం. ఎంఎస్ఎంఈ రంగానికి 20 వేల కోట్ల రూపాయల ప్యాకేజీ ప్రకటిస్తున్నాం. ఎంఎస్ఎంఈ పరిశ్రమలకు మార్కెట్లో లిస్టింగ్ చేసే అవకాశం కల్పిస్తున్నాం. వీధి వ్యాపారులను ఆదుకునేందుకు సత్వరమే రూ.10 వేలు రుణం ఇవ్వాలని కేంద్ర కేబినెట్ నిర్ణయించింది. దీని ద్వారా 50 లక్షల మంది వీధి వ్యాపారులకు లబ్ధి చేకూరనుంది. రైతులను ఆదుకునేందుకు కిసాన్ క్రెడిట్ కార్డుల పథకం అమల్లోకి తెస్తాం. ఇప్పటికే 14 పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించాం అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నితిన్ గడ్కరీ మాట్లాడుతూ.. దేశ జీడీపీలో 29% సూక్ష్మ చిన్న పరిశ్రమలదే. ఆరు కోట్ల చిన్న పరిశ్రమలు 11 కోట్ల ఉద్యోగాలు ఇస్తున్నాయి. మంచి ట్రాక్ రికార్డ్ ఉన్న చిన్న పరిశ్రమలను స్టాక్ మార్కెట్లో పెడతాం. వాటిలో కొన్ని షేర్లను ప్రభుత్వం కొని వారికి మద్దతు ఇస్తుంది అని తెలిపారు. ఇక రైతులు తమ రుణాలను చెల్లించే గడువును ఆగస్ట్ వరకు పొడించేందుకు కేంద్రం వెసులుబాటు కల్పించింది. అలాగే 14 రకాల పంటలకు కనీస ధర కేంద్రం పెంచింది. క్వింటాల్ వరి ధాన్యంపై రూ.53 పెంపుతో.. తాజా ధర రూ.1,868కి చేరింది. పత్తి మద్దతు ధర రూ.260 పెంపుతో క్వింటాల్ పత్తి మద్దతు ధర రూ.5,515కి చేరింది. 2020-21 పంటకు ఇది వర్తిస్తుందని కేంద్రం తెలిపింది.

### కరోనాపై అజేయ పోరాటంలో గెలుపు మన వైద్యులదే...

వినూత్న మార్పులు తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. కరోనా కంటికి కనిపించని శత్రువు.. కానీ, మన ఔషధాలు అదృశ్య శక్తులేనని అన్నారు. కరోనాపై చేస్తున్న పోరాటం మరింత సమర్థంగా కొనసాగాలని దేశ ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. భవిష్యత్తులో మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించిన ప్రధాని.. కరోనా సంక్షోభంతో దెబ్బతిన్న ఆర్థిక వ్యవస్థ క్రమంగా పుంజుకుంటోందని ఉద్ఘాటించారు. ప్రతిఒక్కరూ భౌతికదూరం పాటిస్తూ మాస్కులు తప్పనిసరిగా ధరించాలని కోరారు. కరోనా సమయంలో ఎంతోమంది సరి కొత్త ఆవిష్కరణలకు నాంది పలికారని ప్రశంసించారు.

# ఆశా వర్కర్స్‌కి నిత్యావసర వస్తువులు పంపిణీ



భీమునిపట్నం : స్థానిక చిన్నబజారు డచ్ రోడ్డులో ఉన్న కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామచంద్రమూర్తి ఆధ్వర్యంలో ఆశ వర్కర్స్ కు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. కరోనా వైరస్ నేపథ్యంలో లాక్ డౌన్ కారణంగా భీమునిపట్నంలోని ఆశవర్కర్లు నిత్యం సేవలను అందించినట్లు తెలిపారు. ఆశ వర్కర్స్ కి తన వంతు సాయంగా నిత్యావసర సరుకులు బియ్యం, పప్పులు , నూనె, గోధుమ పిండి, కోడి గ్రుడ్లు తదితర వస్తువులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు , సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో ఉన్న వృద్ధునికి సహాయం



భీమునిపట్నం : భీమిలిలో గత కొంతకాలంగా తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్న రెడ్డి అనే వృద్ధునికి భీమిలి డివిజన్ అధ్యక్షుడు గంటా నూకరాజు నిత్యావసర వస్తువులు అందజేశారు కరోనా కారణంగా రెండు నెలలుగా కేంద్ర ప్రభుత్వం లాక్ డౌన్ పెట్టిన కారణంగా ఎంతోమంది నిరాశ్రయులుగా మిగిలారని, ఎంతో కాలంగా అనారోగ్యంతో బాధపడు తున్న వారు, వృద్ధులు అయితే ఇంకా ఎక్కువ ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొన్నారని ఇలాంటి వారిని ఆదుకోవాలనే సంకల్పంతో వారికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడ మైనదని గంటా నూకరాజు అన్నారు. పది కేజీల బియ్యం, పప్పులు, కాయకూరలు, అందజేశారు

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాసరపు నాగరాజు, కొక్కిరి అప్పన్న, దాసరి వెంకటేష్, దాసరి రామారావు, తది తరులు పాల్గొన్నారు.

# దాసరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా సబ్బంహరి జన్మదిన వేడుకలు




మధురవాడ (విజయభాను), టిడిపి భీమిలి ఇంఛార్జి సబ్బంహరి 68 వ జన్మదిన వేడుకలు సోమవారం ఉదయం తమ నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. మహా విశాఖ 6 వ వార్డ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ అద్వ్యరంలో గజమాలతో సత్కరించి కేక్ కట్టింగ్ చేశారు. అనంతరం ప్రముఖులు మాట్లాడుతూ విశాఖ రాజకీయాలలో తనకంటూ ప్రేత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారని, విశాఖ జిల్లా మేయర్ గ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు అభినందనీయమని, 1989 లో ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన వద్దని పార్టీ కోసం ప్రజల కోసం హహర్నిసలు పాటు పడ్డారని కొనియాడారు. కార్యక్రమంలో పోతిన ఎల్లంనాయుడు, గోలాగని సన్యాసిరావు, రామకృష్ణ, నరసింగరావు, సోంపాత్రుడు,రాము మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాధవ నగరంలోని తాండవ త్యాగమూర్తులకు

# పట్టాలు ఇవ్వరా..!?

**ఏడు సంవత్సరాలుగా 200 మంది రైతులు పట్టాలకై ఎదురుచూపులు**



2013లో 120 మందికి పట్టాదారు పాసు పుస్తకాలు టైటిల్ డీడు ఇచ్చారు. ఇంకా వారితో పాటు సమానంగా హక్కులు కలిగి మిగిలి ఉన్న 200 మందికి నేటికి కూడా ఇవ్వలేదు. దీంతో గత 7 సంవత్సరాలుగా వారు ఈ రోజా రేపో ఎప్పుడు ఇస్తారంటూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరిగి వారి చెప్పులు ఆగిపోతున్నాయన్నారు . పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. దీంతో వీరంతా స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ను ఆశ్రయించామన్నారు. ఆయన సూచన మేరకు ఆర్డిఓ కార్యాలయం వద్దకు వచ్చి వినతిపత్రం సమర్పించారు.

నర్సీపట్నం : అర్హులైన తాండవ త్యాగమూర్తుల కు పట్టాలు ఇవ్వాలని వై ఎస్ ఆర్ సి పి జిల్లా యూత్ నాయకులు సిద్దాబత్తుల రమణ డిమాండ్ చేశారు. సోమవారం ఆర్డీవో కార్యాలయంలో ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు విజయభాను ప్రతినిధితో మాట్లాడుతూ రైతుల ప్రయోజనాలు, ప్రభుత్వ పరువును కాపాడేందుకు తమ భూములను తాండవ ప్రాజెక్టుకు త్యాగం చేశామన్నారు. ప్రభుత్వం భూమికి భూమి పేరుతో అప్పట్లోనే భూమి ఇచ్చింది. కానీ పట్టాలు సాగు హక్కు పత్రాలు ఇవ్వడం జరగలేదు. కేవలం డి పట్టా మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారన్నారు . ప్రభుత్వం

రైతు భరోసా విత్తనాలు రాయితీ వంటివి కల్పించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంటా రమణ, మాజీ ఉపసర్పంచ్ జాలం అర్జున , మాజీ కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ గంటా దివాణం, మాజీ వార్డు మెంబరు రెడ్డి అక్కా పాత్రుడు, గున్న నూకరాజు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మాతృభూమి ఫౌండేషన్

భీమునిపట్నం : ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అన్ని రంగాల్లో విద్యార్థులకు చేయూతనిస్తూ ఎంతోమంది కి బాసటగా నిలుస్తూ ఎంతో మంది వ్యక్తులకు స్ఫూర్తి నింపుతున్న మాతృభూమి పౌండేషన్ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆరో సంవత్సరం లోకి అడుగుపెడుతున్న సందర్భంగా మాతృ భూమి ఫౌండేషన్ విశాఖపట్నం వారి ఆధ్వ ర్యంలో మాతృభూమిఫౌండేషన్ 5వవార్షి కోత్సవ కార్యక్రమం వెల్లంకి గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మాతృభూమి ఫౌండే షన్ ప్రతినిధులు కొర్రాయి తేజ ఆశిష్, నమ్మి రమేష్, నమ్మి గోవింద్ (దీపక్), పడాలసాయిరాజు,జీవన్, దుర్గారావు, సురేష్ మానియలా, కొర్రాయి సురేష్,పడాల ప్రదీప్,మహేష్ తాటి శెట్టి, పడాల సాయి ప్రకాష్,సంతోష్,జె. శివ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పాలన వైకాపా ప్రభుత్వం ధ్యేయం



గాజువాక: ప్రజల వద్దకే పాలన వైకాపా ప్రభుత్వం ధ్యేయమని 74వ వార్డు వైకాపా అభ్యర్థి తిప్పల వంశీరెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజల వద్దకే ఫించన్లు అందించే కార్యక్రమంలో భాగంగా సోమవారం వాలంటీర్ల సహకారంతో లబ్దిదారులకు పింఛన్లు అంద జేసారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజల అభివృద్ధి,సంక్షేమమే ప్రధాన ద్యేయంగా సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతున్నారని వాటిని అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కరోనా నేపద్యంలో పెంక్షన్ పథకాన్ని లబ్దిదారుల ఇంటివద్దకు వెళ్ళి అందించాలనే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే నాగిరెడ్డి సూచనలమేరకు ఉదయం నుంచి ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.

నెహ్రూనగర్, వెంపల నగర్, సిద్దేశ్వరం, దయాల్‌నగర్ తదితర ప్రాంతాలలోని లబ్దిదారులకు పింఛన్లను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఓ సూర్యనారాయణ, వాలంటీర్లు పైడిపునాయుడు, గురునాథ్, ఎన్నార్ వైకాపా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే ఎంతటివారినైనా ఉపేక్షించేదిలేదు

ఎం వి వి సత్యనారాయణ, బీసెట్టి సత్యవతి, వి ఎం అర్ డీ ఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాసరావు, జీవీఎంసీ కమిషనర్ జి సృజన , జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, ఆర్డీవోలు, తహశీల్దార్లు మరియు జిల్లా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న దన్నారు. ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల లో భాగంగా ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాల పంపిణీ కార్యక్రమాన్ని జూలై 8 వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్నదన్నారు.

పార్టీల కతీతంగా పారదర్శకంగా పనిచేస్తూ అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తున్నదన్నారు.

త్రాగునీటికి సంబంధించి కూడా సమ్మర్ యాక్షన్ ప్లాను రూపొందించి అన్ని గ్రామీణ, పట్టణ ప్రాంతాలకు పారిశ్రామిక అవసరాలకు నీటికి ఇబ్బంది లేకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు. భవిష్యత్తు అంచనాలను దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్ట్ వర్క్ తో ఇప్పటి నుండే విజన్ డాక్యుమెంట్ తో సిద్ధంగా ఉండాలన్నారు. గిరిజన ప్రాంతాలలో మారు మూల గ్రామాలలో ప్రజలు నీటికీ ఇబ్బందులు పడకుండా తగు చర్యలు చేపట్టాలన్నారు.



రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి మాట్లాడుతూ చాలా సంవత్సరాల నుండి ప్రభుత్వ భూములు ఆ క్రమణలకు గురవుతున్నాయని వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిమీద ఉందన్నారు. ప్రభుత్వ భూములు ప్రజల ఆస్తి అనీ, వీటిని ఎల్లవేళలా పర్యవేక్షించే బాధ్యత ఆర్డీవోలు ,తాసిల్దార్ లదేనని అన్నారు. ప్రభుత్వ భూముల అక్రమణ విషయంలో ఎంతటివారినైనా ఉపేక్షించ వద్దని సంభదితుల పై క్రిమినల్ కేసులు నమోదు చేయాల్సిందిగా కలెక్టర్ కు సూచించారు. భూములకు సంబంధించి రెవెన్యూ రికార్డుల కంప్యూటరైజేషన్ ఇ- పాసుబుక్కులు విషయంలో ఎటువంటి అవకతవకలకు పాల్పడకుండా ఒరిజినల్ పట్టాదారు పేరు నమోదు చేయాల్సిన బాధ్యత తాసిల్దార్ ల దేనన్నారు. ప్రభుత్వ పోరంబోకు భూముల రక్షించుకునే విషయములోను, ఎలియనేషన్ కు సంబంధించి న ప్రభుత్వ భూములు ,దేవాదాయ, అటవీ, ఏపీఐఐసీ భూములలో ప్రైవేటు సంస్థలకు ఇచ్చిన భూములలో ఎంవోయూ ప్రకారం నిర్మాణాలు చేపట్టకపోతే వాటిని తిరిగి వెనక్కి తీసుకోవాల్సిందిగా కలెక్టర్ కు సూచించారు. ప్రభుత్వ భూముల నిషేధిత జాబితా 22 ఏ లో కొన్ని జెన్యూన్ ప్రైవేట్ భూములను కూడా పెట్టడం జరిగిందని అటువంటి భూములకు సంబంధించి పునర్విచారణ జరిపించాలని జిల్లా కలెక్టర్ కు సూచించారు.



రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని రంగాలలోనూ విశాఖ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని ,త్వరలో ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ గా రూపొందనున్న నేపద్యంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు రావడం, జనాభా పెరుగుదలను దృష్టిలో పెట్టుకుని కొత్త నగరాన్ని అన్ని వసతులతో నిర్మించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. నీటికీ ఇబ్బందులు లేకుండా ముందస్తు కార్యాచరణ ప్రణాళికను రూపొందించుకోవాలన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో జివిఎంసి, పోలీస్ , రెవెన్యూ సమన్వయంతో పనిచేస్తూ అక్రమణ దారుల మీద,అక్రమ కట్టడాల పై చర్యలు తీసుకోవాలన్నారు. భూకబ్జా దారుల పై రౌడీ షీట్ ఓపెన్ చేయడం ద్వారా ఆక్రమణ దారుల్లో భయం కలుగుతుందన్నారు. ప్రభుత్వ భూముల లో బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా కలెక్టర్ కు సూచించారు.



జిల్లా కలెక్టర్ వినయ్ చంద్ మాట్లాడుతూ ఇళ్ల పట్టాల పంపిణీకి సంబంధించి గ్రామీణ ప్రాంత మండలాలలో సుమారు 65 వేల అర్హులైన లబ్ధిదారులకు సుమారు పదిహేను వందల ఎకరాలలో ఇళ్ల స్థలాలను గుర్తించడం జరిగిందని ,వాటన్నింటికీ ప్రభుత్వ ఆదేశానుసారం ఎన్ఆర్ఈజీఎస్, హౌసింగ్ ద్వారా అభివృద్ధి పనులను చేపట్టడం , లే అవుట్ లు వేయడం, స్టోన్ ఫార్మేషన్, రోడ్ల నిర్మాణాలను చేపట్టడం జరిగిందన్నారు.

పట్టణ ప్రాంతాలకు సంబంధించి సుమారు 3, 800 ఎకరాల భూమిని ల్యాండ్ పూలింగ్ ద్వారా తీసుకోవడం జరిగిందని, ఎలమంచిలి , నర్సీపట్నం మున్సిపాలిటీకి సంబంధించి 6, 568 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. టిడ్కో ద్వారా 2976మందికి గృహాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. జీవీఎంసీ కి సంబంధించి మార్చి 25 నాటికి 1, 77, 896 మంది లబ్ధిదారులకు సుమారు 3, 800 ఎకరాల లో ల్యాండ్ పూలింగ్ చేయడం జరిగిందన్నారు. సుమారు 25వేల మందికి టిడ్కో ద్వారా ఎలాట్ చేయడం జరిగింద ని, సుమారు 1లక్షా 60 వేల మందికి లేఅవుట్లలో లాటరీ ప్రక్రియ ద్వారా ఎలాట్ చేయడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో శాసన సభ్యులు, శాసన మండలి సభ్యులు, ఆర్ డి వో లు, తాసిల్దార్ లు గ్రామీణ , పట్టణ నీటి సరఫరా అధికారులు , జిల్లా అధికారులు హాజరయ్యారు.

## కరోనాపై... వదంతులు నమ్మకండి...

# స్వీయ నియంత్రణ పాటించండి



మధురవాడ (విజయభాను) : కరోనా మహమ్మారి నుండి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తగు జాగ్రత్తలు పాటించాలని ఆరోగ్యశాఖ చెబుతుంది. ప్రతి ఒక్కరు మాస్కలు ధరించాలని, శానిటైజెర్లు వాడాలని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఎలాంటి అనుమాన మున్న 104 కు సమాచారం అందించి వైద్య సహాయం పొందాలని అధికారులు సూచిస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లాలో కరోనా వైరస్ విజృంభణ కొనసాగుతుంది. తాజాగా ప్రశాంతంగా ఉన్న మధురవాడ ప్రాంతం పీఎంపాలెం గాయత్రినగర్ సమీపంలోగల ఎఫ్.సి.ఐ. లే అవుట్ లో ఒకే కుటుంబానికి చెందిన వారికి కరోనా పాజిటివ్ కేసులు నమోదు కావడంతో జిల్లాలో పాజిటివ్ సంఖ్య శతకం దాటింది, దీనితో అప్రమత్తమైన అధికారులు అదే అపార్టుమెంట్లో నివాసముంటున్న కుటుంబాలను క్వారంటైన్ కేంద్రంకు తరలించి వైద్య పరీక్షలు నిర్వహించడమే కాకుండా పరిసరాలను హైపో క్లోరైడ్ ద్రవంతో పిచికారీ చేసారు, అలాగే పోలీస్ యంత్రంగం పూర్తి స్థాయిలో కాలనీ పరిసర ప్రాంతాల్లో క్లస్టర్ ప్రాంతంగా మార్చడం వలన అటుగా వొచ్చే వాహన దారులను, ప్రజలను అవగహన కల్పిస్తూ ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.



మరో పక్క ఈ కేసులే కాకుండా మధురవాడ పరిసర ప్రాంతాల్లో మరిన్ని పాజిటివ్ కేసుల ఉన్నాయని, కొందరు మరణించారని వదంతులు గుప్పుమనడంతో అధికారులు వీటిపై దృష్టి సారిస్తూ అందిన సమాచారం మేరకు మధురవాడ పరిసరాల్లో అనేక కాలోనిలలో తనికీలు నిర్వహించారు. ప్రతిరోజూ అవగాహనా రాహిత్యం తో ఆకతాయిలు గుప్పిస్తున్న వదంతులు ప్రజలు నమ్మొద్దని జోన్ 1 జోనల్ కమీషనర్ బి.రాము తెలిపారు. ఏదేమైనా అధికారులు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టి కేసుల పెరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

### ఈనెల 8వతేదీ నుండి శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం తెరువబడును

యస్.జె.మాధవి

విశాఖపట్నం : శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం కోవిడ్-19 లాక్ జౌన్ తదుపరి ఆలయం తెరుచుటకుతీసుకొన్న చర్యలు కొవిడ్-19 లాక్ డౌన్ కారణంగా ప్రభుత్వం వారి ఆదేశముల మేరకు కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానం మార్చి 21 నుండి నుండి భక్తులను శ్రీ అమ్మవారి దర్శనమునకు నిలుపుదల చేయుట జరిగినది. తదుపరి ఆన్ లైన్ ద్వారా భక్తుల కోరిక మేరకు వారి పేరున కొన్ని ఆర్జిత సేవలు నిర్వహించుట జరుగుచున్నది. కేంద్ర ప్రభుత్వం తేది.08వ తేది నుండి ఆలయములు తెరుచుటకు అనుమతిని జారి చేస్తూ ఆయా రాష్ట్ర ప్రభుత్వములు విడ్-19 లాక్ డౌన్ పరిస్థితులకు అనుగుణంగా జారీ చేయు ఉత్తర్వులను అనుసరించి ఆలయంలోనికి భక్తులను అనుమతించ వలసినదిగా ఆదేశించినది. కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆదేశ ములు అందగానే ఆలయంలోనికి భక్తులను అనుమతించుటకు తీసుకొనవలసిన అన్ని చర్యలు ఈ క్రింది విధంగా తీసుకొనుట జరిగినది. 1. సామాజిక దూరం పాటించుటకు శ్రీఅమ్మవారి దర్శన మునకు క్యూలైన్స్ నందు వేచి ఉండు భక్తులకు 6 అడుగుల దూరంలో సర్కేల్స్ గీసి సామాజిక దూరం పాటించుటకు సిద్ధం చేయుట జరిగినది 2. శానిటైజర్స్, సోడియం హైడ్రోఫ్లోరైడ్, గ్లాసులు, థర్మల్ గన్స్ సిద్ధంచేయుట జరిగినది. 3. ఆలయ సిబ్బం దికి మాస్కులు, గ్లాసులు మరియు భక్తులను పరీక్షించుటకు తగు శిక్షణ ఇచ్చుట జరిగినది. 4. భక్తులు గమనించ మనవి శ్రీ అమ్మ వారి భక్తులను కేవలం శ్రీ అమ్మవారి లఘు దర్శనములకు మాత్రమే అనుమతించబడును. 5. దర్శనమునకు వచ్చు భక్తులు తప్పని సరిగా ఏదైనా గుర్తింపు కార్డు తీసుకొని రావలెను. గుర్తింపు కార్డు ఉన్న వారిని మాత్రమే అనుమతించబడును.

## గీతం సివిల్ ప్రొఫెసర్ పదవీ విరమణ సన్మానం



సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం సివిల్ ఇంజనీరింగ్ విభాగం సీనియర్ ప్రొఫెసర్ వై.ఎస్.ప్రబాకర్ పదవీ విరమన సందర్బంగా సోమవారం సన్మానించారు. గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ మాట్లాడుతూ గీతం ఆవిర్భావం నుంచి ప్రొఫెసర్ ప్రబాకర్ అద్యాపకుడిగా, పరిశోధుకుడిగా, ఎందరో విద్యార్ధులకు మార్గదర్శకుడిగా నిలిచారని కొనియాడారు.

గీతం తరుపున విశాఖలోని పరిశ్రమలకు కన్సల్టెన్సీ సేవలు అందించడం ద్వారా ప్రొఫెసర్ ప్రభాకర్ గీతం ఖ్యాతి పెంచారాన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.వి.జి.డి.బాలాజీ, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి కె.వి.రమేష్, ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ సి.ధర్మరాజు, పలువురు సీనియర్ ప్రొఫెసర్లు తమ ప్రసంగాలలో ప్రొఫెసర్ ప్రభాకర్ సేవలను కొనియాడారు.

## డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించిన జివియంసి కమిషనర్

విశాఖపట్నం :- బి.వి.యం.సి. ప్రధాన కార్యాలయం సమావేశపు మందిరం నుండి డయల్ యువర్ కమీషనర్ ప్రోగ్రాంను కమీషనర్ డా. సృజన టోల్ ఫ్రీ నెం.1800-4250-0009 ద్వారా ఉదయం 10.00 గం. నుండి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫోన్ ద్వారా ప్రజలనుండి విజ్ఞప్తులు స్వీకరించారు. స్వీకరించిన విజ్ఞప్తులను స్వయంగా పరిష్కరించి తగు నివేదిక సమర్పించే నిమిత్తం ఆయ విభాగాల అధికారులను/జోనల్ కమీషనర్లకు పంపించారు. ఇందులో 1వ జోన్ కు సంబందించి 2, 2 వ జోన్ కు సంబందించి 4, 3 వ జోన్ కు సంబందించి 2, 4 వ జోన్ కు సంబందించి 6, 5 వ జోన్ కు సంబందించి 7, 6 వ జోన్ కు సంబందించి 5, మొత్తం 26 పిర్యాదులు ఫోన్ ద్వారా స్వీకరించారు.



కమీషనర్ ప్రధాన కార్యాలయ విభాగపు

ఉన్నతాధికారులతోను, జోనల్ కమీషనర్లతోనూ మాట్లాడుతు డయల్ యువర్ కమీషనర్ లో స్వీకరించిన పిర్యాడులతో పాటూ, స్పందన కార్యక్రమాలలో స్వీకరించిన పిర్యాదులు, మున్సిపల్ పరిపాలన శాఖ వెబ్ సైట్ ద్వారా స్వీకరించిన పిర్యాదులు 3 రోజులలో పరిష్కరించేందుకు గాను తగు ప్రాధాన్యత ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అధనపు కమీషనర్లు, అన్సారి, రమణి, సోమన్నారాయణ, సన్యాసిరావు, ప్రధాన ఇంజనీరు వెంకటేశ్వరరావు, సి.సి.పి. విద్యుల్లత, పి.డి.యు.సి.డి. శ్రీనివాసరావు, డి.సి.ఆర్. ఫణిరాం, సి.యం.ఓ. హెచ్. డా. శాస్త్రి, ఇ.ఓ.ఎ. మంగపతిరావు, డి.ఇ.ఓ. శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఆచార్యులకు నూతన పదవీ బాధ్యతలు, ఉత్తర్వులు

### అందజేసి అభినందించిన వీసీ ప్రసాదరెడ్డి

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో పలువురు ఆచార్యులకు నూతన పదవీ బాధ్యతలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అందించారు. ఐఏఎస్ఇ ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్న ఆచార్య ఆర్.శివ ప్రసాద్‌కు ఆర్ట్స్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఆంగ్ల విభాగం ఆచార్యులు పి.ఆర్ కర్మాకర్ ఫ్యాకల్టీ ఆఫ్ ఆర్ట్స్, కామర్స్ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. హిందీ విభాగం ఆచార్యలు ఎన్.సత్యనారాయణను ఫ్యాకల్టీ ఆఫ్ ఓరియంటల్ లాంగ్వేజెస్ ఛైర్మన్‌గా, వర్సిటీ మెటీరియాలజీ- ఓషనోగ్రఫీ విభాగాధిపతిగా డాక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర నాయుడు నియమితు లయ్యారు.

ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న ఆచార్య ఎస్.కె భట్టి, కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతిగా కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. వీరికి వర్సిటీ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ ఉత్తర్వులు అందజేసి అభినందించారు.



ఉత్తర్వులు స్వీకరిస్తున్న ఆచార్యులు

# లబ్ధిదారులకు పింఛన్లు అందజేత



ములగాడ: (విజయభాను న్యూస్): జోన్-4 జీవీయంసీ 59వ వార్డులో గత కొన్నినెలలుగా సాంకేతిక కారణాలతో పింఛన్లు అందని లబ్దిదారులకు మొత్తం పింఛను నగదును సోమవారం అందజేసారు. జీవీయంసీ 59వ వార్డు కొత్తనక్కవాని పాలెంలో జరిగిన ఈ కార్యక్రమంలో వార్డు వైకాపా అధ్యక్షుడు పుర్రి సురేష్ మాట్లాడుతూ వార్డులోని కొత్తనక్కవాని పాలెం నివస్తున్న దేవర భవాని అనే దివ్యాంగురాలుకి గత ఫిభ్రవరి మాసం నుంచి ప్రభుత్వం అందించే పింఛను అందక ఆర్ధికంగా ఇబ్బందిపడుతున్న విషయాన్ని తెలుసుకొని వార్డు వైకాపా అభ్యర్ది పుర్రి పూర్ణశ్రీ అధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, పశ్చి మ వైకాపా కన్వీనర్ మళ్ళ విజయప్రసాద్ దృష్టికిక తీసుకెళ్ళడం జరిగిందని, వెంటనే స్పందించిన మళ్ళా అధికారులకు ఆదేశించడంతో తిరిగి పింఛన్ మొత్తం సొమ్ము సుమారు రూ.20వేలను దేవర భవానికి అందజేయడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా వార్డులో 14మందికి డెత్ అని రావడంతో నిలిచి పోయిన పింఛన్లును కూడా లబ్దిదారులకు వార్డు వైకాపా అభ్యర్ది పుర్రి పూర్ణశ్రీ చేతులమీదుగా అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఓ మహాదేవి, వైకాపా నాయకులు పొట్టిమూర్తి, నర్సింగ్‌యాదవ్, బంగారురాజు, కొల్లిఅప్పారావు, వాలంటీర్లు, లబ్దిదారులు పాల్గొన్నారు.

## ఎస్.బి.ఐ లో ఎఫ్.ఐ.ఎం.ఎం. విభాగం ఏర్పాటు

విశాఖపట్నం : బ్యాంకింగ్ సేవల ను అందరికి అందుబాటులోకి తీసుకురావడం, సూక్మ ఋణ అవసరాల ను తీర్చటమే ల క్ష్యంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రత్యేకంగా ఫైనాన్షియల్ ఇంక్లూజన్ మైక్రో మార్కెటింగ్ (ఆర్థిక చేరిక సూక్ష్మ నిర్వహణ) ఎఫ్ఐఎంఎం విభాగాన్ని ఏర్పాటు చేసింది. ఈ విభాగం జూన్ 1వ తేదీ నుండి కార్యకలాపాలు ప్రారంభించింది. ఈ విభాగాన్ని విశాఖపట్నం మాడ్యూల్ పరిధిలో డీజీఎమ్ శ్రీ సత్యనారాయణ ప్రసాద్ ఈరోజు ప్రారంభిస్తూ ఉత్తరాంధ్రలోని మూడు జిల్లాలు మరియు తూర్పుగోదావరి జిల్లాలో ఉన్నటువంటి కొన్ని శాఖలో కలిపి 101 బ్రాంచీలను దీనిలోకి తీసుకొని రావడం జరిగిందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అమరావతి పాక్షిక నగర 596 శాఖలు ఎఫ్ఐఎంఎం విభాగంలోనికి చేర్చినట్టు వివరించారు. సూక్ష్మ, చిన్న వ్యాపార సంస్థ, వ్యవసాయం మరియు వ్యవసాయ అనుబంధ విభాగా ఋణ అవసరాలు ను తీర్చటం లక్ష్యంగా ఈ కేంద్రాలు పనిచేస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ విధమైన ఏర్పాటువలన రైతు సంబంధిత బ్యాంకింగ్ వ్యాపారాన్నంతటినీ కేంద్రీకృతం చేసే విధంగా మరియు వారందరూ మరింత సరళంగా తమ బ్యాంకింగ్ అవసరాను తీర్చుకోవటానికి ఈ రకమైన ప్రత్యేక ఎఫ్ఐఎంఎం హబ్ దోహదపడుతుందని వివరించారు.



అంతే కాకుండా కోవిడ్‘19 కారణంగా ఆర్థిక మాంద్యానికి గురిఅయినటువంటి దేశాన్ని కొన్ని ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీలు ద్వారా ఎస్.ఎమ్.ఇ ఖాతాదారుందరికీ ఉపశమనం కలిగే విధంగా కేంద్ర ఆర్థికమంత్రి మరియు ఆర్.బి.ఐ. ప్రవేశపెట్టినటువంటి అనేక ఆర్థిక ప్యాకేజీలకు లోబడి ఈరోజు విశాఖపట్నం ప్రధానకేంద్రంగా వైజాగ్ మాడ్యూల్ ఎస్.బి.ఐ. పరిధిలో ఒక ప్రత్యేకమైన ఎస్.ఎం.ఇ.సెల్‌ను అందు బాటులోనికి తీసుకురావడం జరిగిందని వివరించారు. ఇందులో భాగంగా బ్యాంకు ప్రవేశపెట్టిన గ్యారంటీడ్ ఎమర్జెన్సీ క్రెడిట్ లె%న్ అనే పథకం కింద150 మంది ఎమ్.ఎస్.ఎమ్ఇ.బ్దిదారుకు ఈ సెల్ ఏర్పాటు చేసినరోజే 40 కోట్ల రూపాయు ఋణాన్ని అందజేయడం జరిగిందనికూడా వివరించారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.ఇ. ఖాతాదారుందరికి కూడా మీడయా ద్వారా విపరీతమైన అవగాహన కలిగించే విధంగా ప్రజలోనికి తీసుకొని వెళ్ళాల్సిందిగా అభ్యర్థించడం జరిగింది. ఖాతాదారుందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవసిందిగా కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐఎంఎం రీజనల్ మేనేజర్‌గా శ్రీమతి డి.లలిత, ఆర్.ఎమ్., ఎస్.ఎం.ఇ. శ్రీ విశ్వేశ్వరరావు మరియు పరిపానా విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లాలో పారదర్శకంగా

# ఇసుక సరఫరా

- జాయింట్ కలెక్టరు ఎం.వేణుగోపాలరెడ్డి



విశాఖపట్నం : జూన్ 1 జిల్లాలో ఇసుకు సరఫరా పూర్తి పారదర్శకంగా జరగాలని జాయంట్ కలెక్టరు ఎమ్.వేణుగోపాలరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ అధికారులతో కొత్త ఇసుక పాలసీ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక రవాణా చేసే వాహనాల పూర్తి వివరాలు ఏర్పాటు చేసిన చెక్ పోస్టు వివరాలు తెలియజేయాలన్నారు.


జిల్లాలో గల ఇసుక డిపోలు వేయింగ్ బ్రిడ్జిలు చెక్కుపోస్టులు డిపోల వద్ద ఏర్పటు చేసిన సి.సి. కెమెరాలు గూర్చి అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం డిపోల్లో ఎంత ఇసుక నిల్వ యున్నదని, జిల్లాకు ఇసుక ఎక్కడ నుండి వస్తుంది, రోజుకు ఎన్ని లారీలు వస్తాయి అన్న వివరాలు అడిగారు. అక్రమంగా తరలిస్తున్న ఇసుకను పట్లుకొనినప్పుడు ఆ ఇసుకను ప్రభుత్వల నిర్మాణాలకు ఉపయోగించాలని ఆదేశించారు.

ఎవరైతే ఆన్ లైన్ లో ఇసుక కొనుగోలు చేసుకున్నవారికి సత్వరం వారికి చేరాలన్నారు. ఇసుక పాలసీ పై ప్రతి సోమవారం రివ్వూ మీటింగ్ ఉంటుందని అధికారులకు రివ్వూ మీటింగ్ కు అన్ని వివరాలతో తప్పక హాజరు కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి.(ఎస్.ఈ.బి) రాహుల్ దేవ్ సింగ్, వి.అజిత ఎడిషనల్ ఎస్.పి. (ఎస్ఇ బి),డిపివో గోవిందరావు, డిటిసి రాజరత్నం, భూగర్భ గనులశాఖ ఉప సంచాలకులు, విశాఖపట్నం, అనకాపల్లి సహాయ సంచాలకులు, డి ఎస్ ఓ శివ ప్రసాద్ పాల్గొన్నారు.

### తెరవని సులాభ్ కాంప్లెక్స్.....

# ఇబ్బందులు పడుతున్న స్థానికులు




ములగాడ: పారిశ్రామికప్రాంతం జోన్-4 జీవీయంసీ 58వ వార్డు శ్రీహరిపురం రాంనగర్ ప్రాంతంలోని జీవీయంసీ సులభ్ కాంప్లెక్సును గత కొంతకాలంగా తెరవడంలేదు. దీంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. పరిసర ప్రాంత వాసులు మల, మూత్ర విసర్జన కోసం సులాభ్ కాంప్లెక్సు ఇక్కడ ఏర్పాటు చేసారు. అయితే గత 5నెలలుగా తెరవక పోవడంతో మల, మూత్ర విసర్జనకు వెళ్ళేందుకు వీలు లేకపోవడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఉదయం 4గం నుంచి రాత్రి 11వరకు సులాభ్ కాంప్లెక్సు తెరిచి వుండేదని, అయితే ఇప్పుడు పూర్తిగా మూసి వేసారని, దీనివలన రాత్రులు మల, మూత్ర విసర్జనకు వెళ్ళేందకు ఇబ్బందులు ఎదురవు తున్నాయని స్థానికులు వాపోతున్నారు. ముఖ్యంగా మహిళలు, గర్భిణీ స్త్రీలు, వృద్దులు, పసిపిల్లలు, బహిర్భిభూమికి వెళ్లేందుకు చాలా ఇబ్బందులకు లోనవుతున్నారని స్థానికులు వాపోతున్నారు. సులాభ్ కాంప్లెక్సు తెరవకపోవడం వలన సులాభ్ కాంప్లెక్సు చుట్టుపక్కల గుర్తు తెలియని వ్యక్తులు మల, మూత్ర విషర్జన చేస్తున్నారని, దీని వలన చుట్టు ప్రక్కల వాళ్ళకి దుర్వాసనతో పాటు దోమలు బెడద ఎక్కువైందని వాపోతున్నారు. కుక్కలు, పందులు చేరడంతో ఇబ్బందికర పరిస్థితి నెలకొందని, రోగాల బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదనలను వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులు చేసిన నిర్వాహుకు లగాని, జీవీయంసీ అధికారులుగాని పట్టించు కోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టరు కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడని స్థానికులు వాపోతున్నారు. తక్షణమే సులాభ్ కాంప్లెక్సు ను తెరిపించాలని, సమస్యను పరిష్కరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేని యెడల పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

# విజయభాను సంపాదకీయం

## ఆహారం విషతుల్యమైతే..!?

మనిషి ఆరోగ్యం కోసం, మనుగడ కోసం ఆహారం తీసుకుంటాడు. ఆ తీసుకునే ఆహారమే విషతుల్యమైతే.. ఆరోగ్యమే కాదు, మనుగడకే ముప్పు ఏర్పడుతున్నది. పుష్టిగా ఎదుగటం కోసం, ఆరోగ్యకరమైన జీవనం కోసం తీసుకుంట్నున ఆహార పదార్థాలే విషతుల్యమైతే ఆరోగ్యం అటకెక్కి, చావుకు దగ్గరవుతారు. సరిగ్గా ఇప్పుడు దేశంలో ఇదే జరుగుతున్నదని మిలీనియం సస్టెయినబుల్ డెవలప్‌మెంట్ గోల్స్ ఫౌండేషన్ (ఎస్డీజీఎస్), థాట్ ఆర్బిటేజ్ అనే అధ్యయన సంస్థలు చెబుతున్నాయి. భారత్‌లో ఆహారం, నీటి కాలుష్యంతో పడే ఆర్థిక భారం పేరుతో విడుదల చేసిన నివేదికలో మనం రోజూ తీసుకునే ఆహారం, తాగే నీరుతోనే ఎక్కువ రోగాలు వస్తున్నాయని తమ అధ్యయనంలో తేల్చిచెప్పాయి. గ్రామీణ ప్రాంతాలు మొదలు, నగరాల దాకా ప్రజల ఆహార అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగానే రోగాలు వస్తున్నాయని తెలుపటం గమనార్హం. మరోవైపు తాగునీరు హానికరమైన పదార్థాలతో కలుషితమైపోవటం కారణంగా మరింత ఎక్కువగా వ్యాధులు వస్తున్నాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ కారణంగా ప్రజలు ఆరోగ్యం కోసం పెడుతున్న ఖర్చు నానాటికీ పెరిగిపోతున్నది. ఎస్డీజీఎస్ అధ్యయనం ప్రకారం కలుషిత ఆహారంతో వచ్చిన జబ్బులు నయం చేసుకోవటానికి 2016-17 సంవత్సరంలో సుమారు 33 వేల కోట్లు ఖర్చు చేసినట్లు తేలింది. ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితే 2022 నాటికి 9.50 లక్షల కోట్ల రూపాయలు దవాఖానలకే పెట్టాల్సి వస్తుందని హెచ్చరించింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా గ్రామ గ్రామానికి రక్షిత మంచినీరు అందించే కార్యక్రమం ప్రజారోగ్యానికి ఎంతో ఊతమిచ్చేదే. ప్రజలందరికీ రక్షిత మంచినీరు అందించటంతో పాటు ఆహారకల్తీని అరికట్టాల్సిన ఆవశ్యకత ఎంతో ఉన్నది. వంటలకు ఉపయోగించే నూనెలతో పాటు, పసుపు, అల్లం. పప్పు, కారం, ఉప్పు లాంటి అత్యవసర పదార్థాల కల్తీని నిరోధించాలి. ప్రభుత్వ వ్యవస్థలు సమన్వయంతో కదిలి ఆహార కల్తీని అరికట్టాలి. మొత్తంగా చూస్తే మనిషి సాధిస్తున్న ఆధునికాభివృద్ధి మూలంగా మరింతగా సమస్యల విష వలయంలో చిక్కుకుపోతున్నాడు. ముఖ్యంగా ఆరోగ్యం విషయంలో ఆధునికాభివృద్ధి, జీవన విధానమే అంతులేని సమస్యలను తెచ్చిపెడుతున్నది. ఆహార పంటల దిగుబడి కోసం, కూరగాయలు,ఆకుకూరల పంటలను చీడపీడల నుంచి సం రక్షించుకునేందుకు రైతులు విచక్షణారహితంగా రసాయనాలను వినియోగిస్తున్నారు. ఈ క్రిమిసంహారక మందులు, రసాయన ఎరువులతో ఉత్పత్తి అవుతున్న ఆహార పదార్థాలన్నీ కలుషి తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా ప్రధాన నగరా ల్లో వినియోగిస్తున్న కూరగాయలను పరిశీలించినప్పుడు అంతర్గతంగా కూరగాయాల్లో, వాటిపైన కూడా ప్రమాదకర స్థాయిలో హానికరమైన రసాయనాల అవశేషాలున్నట్లు జాతీయ మొక్కల ఆరోగ్య నిర్వహణ సంస్థ (ఎన్ఐపీహెచ్ఎం) తెలిపింది. మార్కెట్లో దొరుకుతున్న 15 రకాల కూరగాయలపై హానికరమైన రసాయనాలున్నట్లు గుర్తించారు. ఇలాంటి విషతుల్యమైన ఆహార పదార్థాలను తీసుకోవటం వల్ల మనిషి ఆరోగ్యం పుంజుకునే బదులు మరింతగా కృశించిపోతున్నది. అనేకరకాల చర్మవ్యాధులు, శ్వాస సంబంధ వ్యాధులతోపాటు ప్రాణాంతకమైన క్యాన్సర్ లాంటి రోగాలు పెరిగిపోతున్నాయి. ఈ పరిస్థితి గ్రామాలతో పోలిస్తే నగరాల్లోనే తీవ్రంగా ఉంటున్నది. దేశవ్యాప్తంగా ప్రధాన నగరాలకు సమీప ప్రాంతాల్లో కాలుష్య జలాలను పంటల సాగుకు వినియోగించటం కూడా ప్రధాన సమస్యగా మారుతున్నది. మరోవైపు ఆహారాన్ని ఉత్పత్తి చేసే సంస్థలు కనీస నిబంధనలు, పరిశుభ్రతను పాటించకపోవటం ప్రధాన సమస్యగా ఉంటున్నది. విశాలభారత దేశంలో గుర్తింపు పొందిన ఆహార ఉత్పత్తి సంస్థలు 39 వేల పైచిలుకు మాత్రమే ఉన్నాయంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అనధికారికంగా ఏ ప్రమాణాలు పాటించని ఆహారోత్పత్తి సంస్థలు 23 లక్షలకు పైచిలుకు ఉన్నాయి. మరోవైపు అక్రమ లాభార్జనకు కల్తీ ఆహార పదార్థాలను తయారుచేయటం పెద్దఎత్తున సాగుతున్నది. ఇలాంటి పరిస్థితుల్లోంచే ఇవ్వాళ ప్రతి ముగ్గురిలో ఒకరు వ్యాధిగ్రస్తుడై ఉంటున్నాడు. దేశంలో ఇప్పటికీ రక్షిత మంచినీరుకు నోచుకోని ప్రజలు కోట్లాదిగా ఉన్నారు. దీనికితోడు భూగర్భ జలాల్లో ఫ్లోరిన్, ఆర్సెనిక్ లాంటివి మోతాదుకు మించి ఉండటం మూలంగా కూడా ప్రజలు రోగాలబారిన పడుతున్న స్థితి ఉన్నది.



వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.వి.వి.సత్యనారాయణను మర్యాద పూర్వకంగా కలిసిన 55వార్డు కార్పొరేటర్ అభ్యర్థి కె.వి.యన్.శశికళ వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నార్త్ బీసీ సెల్ ప్రెసిడెంట్ బోడ్డేటి గంగామహేస్. సిద్ధార్థ, డి.శ్రీను,వై.శ్రీను, ఎస్.జగదీష్, జె.గోవింద,వెంకట్, చిన్నారావు,డి. సంతోష్ వార్డు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేస్ట్ కాటన్ స్టాక్ గోడౌన్‌లో అగ్నిప్రమాదం



విశాఖపట్నం (అచ్యుతాపురం) : విశాఖజిల్లా అచ్యుతాపురం మండలం మడుతూరు గ్రామంలో వేస్ట్ కాటన్ స్టాక్ గోడౌన్ లో సోమవారం ఉదయం అగ్నిప్రమాదం సంబవించింది.

తెల్లవారినుండి అగ్నిమాపక దళాలు తీవ్రంగ శ్రమించి మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక అదికారులు ఇచ్చిన సమాచారం మేరకు సుమారు 8 లక్షలు ఆస్తి నష్టం జరిగి ఉంటుందని భావి స్తున్నారు. తెల్లవారుజామున 4 గంటలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కరణంగా ఈ ప్రమాదం సంభవించందని తెలిపారు.జేపీ అసోషియట్స్ కంపెనీ పెరు మీద సెజ్ లో గల కంపెనీలలో వేస్ట్ కాటన్ తీసుకొని వచ్చి స్టాక్ గోడౌన్ లో ఉంచారు. కరోనా కారణంగా ఇతర రాష్ట్రాలకు ట్రాన్స్పోర్ట్ లేకపోవడంతో పెద్ద మొత్తం లో నిల్వ ఉంచవలసి వచ్చిందని గోడౌన్ ఇంచార్జి కుమార్ తెలిపారు.రెవెన్యూ అధికారులు,పోలీసులు, సంఘటనా స్థలాన్ని సందర్శించి విచారణ చేస్తున్నామని తెలిపారు.

## భారత్‌లో టిక్‌టాక్ మాతృసంస్థ పెట్టుబడులు




న్యూఢిల్లీ: వీడియో షేరింగ్ ప్లాట్‌ఫాం టిక్‌టాక్ మాతృ సంస్థ బైట్ డ్యాన్స్ భారత్‌లో తమ వ్యాపారాన్ని విస్తరించాలని నిర్ణయించింది. చైనాకు చెందిన దిగ్గజ కంపెనీ ఆసియాలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు వ్యూహాలు రచిస్తోంది. ప్రస్తుతం చైనాలో అత్యధిక కార్యకలాపాలు నిర్వహిస్తున్న బైట్ డ్యాన్స్ రెండో దేశంగా భారత్‌లో కార్యకలాపాలు నిర్వహించాలని యోచిస్తుంది. బైట్ డ్యాన్స్ అభివృద్ధికి కావాల్సిన ఐటీ సాంకేతికతను త్వరలోనే రూపొందించనున్నట్లు సంస్థ ప్రకటించింది. సంస్థ రూపొందించే నూతన సాంకేతికత కంటెంట్‌కు సంబంధించిన అన్ని అంశాలను విశ్లేషిస్తుందని తెలిపారు. తాజా సంస్కరణలకు సంబంధించి త్వరలోనే ప్రభుత్వానికి లేఖ రాయనున్నట్లు సంస్థ ఉన్నతాధికారులు పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో బైట్ డ్యాన్స్ ఇండియా సర్వీసెస్ లిమిటెడ్ పేరుతో కొనసాగుతుంది. భారత్‌లో వ్యాపారాన్ని విస్తరించేందుకు సరికొత్త డాటా, టెక్నాలజీని రూపొందిస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. టిక్‌టాక్‌ను ప్రపంచ వ్యాప్తంగా 200 కోట్ల మంది యాప్ స్టోర్, గూగుల్ ప్లేలో డౌన్‌లోడ్ చేసుకున్నట్లు సెన్సార్ స్టోర్ ఇంటలిజన్స్ అనే సంస్థ నివేదిక వెల్లడించింది. అమెరికన్ టీనజర్లను డ్యాన్స్ వీడియోలతో బైట్ డ్యాన్స్ విశేషంగా అలరిస్తోందని సాంకేతిక నిపుణులు విశ్లేషిస్తున్నారు.

యూజర్లకు సరికొత్త గేమ్స్, మ్యూజిక్‌ను ప్రవేశపెడుతూ యూజర్లు క్లిక్ చేసేలా బైట్ డ్యాన్స్ వ్యూహాలు రచిస్తోంది. కాగా గత కాలంగా కరోనా వైరస్‌కు చైనా కారణమనే ఊహాగానాల వల్ల మార్చి, ఏప్రిల్‌లో టిక్‌టాక్ ఫాలోవర్స్ కొంత తగ్గినట్లు నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

### హానికరమైన రసాయనాలను ప్రజలకు దూరంగా వుంచాలి : డిఐజి ఎల్‌కెవి.రంగారావు



విశాఖపట్నం: రేంజ్ డీఐజీ ఎల్‌కెవి.రంగారావు మాట్లాడుతూ స్పూరియస్ లిక్కర్ గాని, ఇల్లిసిట్ డిస్టిల్డ్ లిక్కర్ గానీ, సర్జికల్ స్పిరిట్ గాని ఇలాంటివి ప్రాణానికి ప్రమాదకరం. వీటిలో ఉన్న మిథైల్ ఆల్కహాల్ కొద్ది మొత్తంలో సేవించినా ప్రాణహానికి ఆస్కారం ఉంటుందని డీఐజీ తెలిపారు. పై ఉత్పత్తులు చేసే కంపెనీలు తమ యొక్క స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేసి కంపెనీ నుండి అక్రమ మార్గంలో రసాయనాలు బయటకు వెళ్లకుండా ప్రజలకు హాని కలిగించే ఇటువంటి హానికారకమైనవి ప్రజలకు దూరంగా ఉంచాలని తెలిపారు. ఈ రకమైన ఉత్పత్తులు చేసి కంపెనీలు ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి వాటిని సేవించడం లేదా ఇతర అవసరాలకు వాడిన జరిగే పరిణామాలను క్షుణ్ణంగా ప్రజలకు, కార్మికులకు వివరించాలని ఎప్పటికప్పుడు ఉత్పత్తులను కంపెనీ ప్రతినిధులు స్టాక్ పాయింట్ లను తనిఖీ చేస్తూ ఉండాలని అన్నారు.

ఏమైనా అవకతవకలు జరిగినట్లు గుర్తించిన స్థానిక పోలీసులకు తెలియజేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.

## కవి సమయం

### యువత

కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసలుకో
దురలవాట్లకు అవకండి మీరు బానిసలు
తల్లిదండ్రులు పెట్టుకున్నారు మీ మీద ఆశలు
అప్పులు చేసి మరీ చదివిస్తున్నారు చదువులు
వాళ్ళకి చెడ్డపేరు తేవద్దు మీరసలు
కావాలి మీరు అవినీతిని అరికట్టే సింహాలు
కావొద్దు మీరు ఉగ్రవాద పోషకులు
కాలం విలువ తెలుసుకో
కాలానికి అనుకూలంగా మసులుకో

... కవితా రచన
వైదా ఈశ్వరరావు

## పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి: ఏకాదశి ఉ.9.55; చిత్ర రా.9.31ఉ.వ.6.36ల 8.06; తె.వ.2.44ల 4.13.

మంగళవారం 02-06-2020

**మేషం:** ఉపాధ్యాయులకు, రిప్రజెంటేటివ్‌లకు సదవకాశాలు లభిస్తాయి. స్త్రీలకు తల, మెడ, నడుము, నరాలకు సంబంధించిన చికాకులు ఎదు ర్కొనక తప్పదు. వాతావరణంలో మార్పు వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. వృత్తి వ్యాపారులకు శ్రమాధిక్యత మినహా ఆశించినంత పురోభివృద్ధి ఉండదు.

**వృషభం :** రాజకీయాల్లో వారి కార్యక్రమాలు వాయిదా పడుట వల్ల ఆందోళనకు గురవుతారు. మీ సరదాలు కోరికలు వాయిదావేసుకోవాల్సివస్తుంది భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. ప్రముఖుల కలయిక వల్ల ఏమంత ప్రయోజనం ఉండదు. పెద్దల ఆరోగ్యం గురించి ఆందోళన కలిగిస్తుంది.

**మిథునం :**వ్యాపారాల్లో గణనీయమైన పురోభవృద్ధి సాధిస్తారు. భార్యాభర్తల మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తుతాయి. కలప, సిమెంట్, ఇసుక రంగాలలో వారికి లాభదాయకం. ఉద్యోగస్తులు కొత్త బాధ్యతలను సమర్థ వంతంగా నిర్వహిస్తారు. దీర్ఘకాలిక పెట్టుబడులు, కాంట్రాక్టలు అనుకూలిస్తాయి. స్త్రీలకు ఆహార, ఆరోగ్య విషయంలో జాగ్రత్త అవసరం.

**కర్కాటకం :** స్థిరాస్తి కొనుగోలు వ్యవహారాలకు అనుకూలం. ఖర్చులు బాగా పెరిగే ఆస్కారం ఉంది. ధన వ్యయంలో ఏకాగ్రత అవసరం. ప్రముఖుల కలయిక సాధ్యము కాదు. ఉద్యోగస్తులు సమర్థవంతంగా పనిచేసి పై అధికారులను మెప్పిస్తారు. ఇసుక కాంట్రాక్టర్లకు అధికారుల నుంచి ప్రతికూలతలు ఎదుర్కొంటారు. మీ ఔన్నత్యాన్ని ఎదుటివారు గుర్తిస్తారు.

**సింహం :** బ్యాంకు పనుల్లోను, వాహనం నడుపు తున్నప్పుడు ఏకాగ్రత వహించండి. ఒక వ్యవహారం నిమిత్తం ప్లీడర్లతో సంప్రదింపులు జరుపుతారు. ఒక శుభకార్యాన్ని ఘనంగా నిర్వహిస్తారు. స్త్రీల, ఆరోగ్యం క్రమంగా మెరుగు పడుతుంది. ఆదాయ వ్యయాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఆత్మీయులను కలుసుకుని మీ బాధలు చెప్పుకోవాలనిపిస్తుంది.

**కన్య :**కోర్టు వ్యవహారాలు పరిష్కరించబడుతాయి. రాబడికి మించిన ఖర్చులు, చెల్లింపుల వల్ల స్వల్ప ఆటుపోట్లు తప్పవు. క్రయ విక్రయాలు సంతృప్తికరంగా ఉంటాయి. వృత్తుల వారికి మంచి గుర్తింపు, శ్రమకు తగిన ఆదా యం లభిస్తుంది. స్త్రీలకు తమ మాటే నెగ్గా లన్న పంతం అధికంగా ఉంటుంది. బంధువులతో సత్సంబంధాలు నెలకొంటాయి.

**తుల :** ఏజెంట్లు, బ్రోకర్లకు శ్రమాధిక్యత మిశ్రమ ప్రతిఫలంగా ఉంటుంది. మిమ్ములను చిన్నచూపు చూసిన వారే మీ ఔన్నత్యాన్ని గుర్తిస్తారు. తొందరపాటు నిర్ణయాల వల్ల నష్టపోయే ఆస్కారం ఉంది. నిరుద్యోగుల ఆలోచనలు ఉపాధి పథకాల దిశగా సాగుతాయి. స్త్రీలకు సంపాదన పట్ల ఆసక్తి, చుట్టుపక్కల వారి ప్రోత్సాహం లభిస్తుంది.

**వృశ్చికం :** స్త్రీలకు ఏ విషయంలోను మనస్థిమితం అంతగా ఉండదు. కుటుంబీకుల మధ్య అనురాగవాత్సల్యాలు పెంపొందుతాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమం. మీ సంతానం చదువుల కోసం ధనం బాగా వెచ్చిస్తారు. మీరు ఎవరికీ ఎటువంటి హామీలు ఇవ్వడం శ్రేయస్కరం కాదు.

**ధనుస్సు :** ఉద్యోగస్తులు తోటివారితో విందులు, శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఇతరులపై ఆధారపడటం మంచిది కాదని గమనించండి. మీ సంతానం పై చదువులు, ఆరోగ్య విషయాల పట్ల శ్రద్ధ వహిస్తారు. కొంతమంది మీ నుంచి ధనం లేక ఇతర్రతా సహాయం ఆర్థిస్తారు.

**మకరం :** వృత్తి, ఉద్యోగ విషయాల్లో అందరితో స్నేహంగా ఉండే ప్రయత్నం చేయండి. భవిష్యత్తుకు ఉపయోగపడే నూతన పరిచయాలు బాగా జరుగుతాయి. ఆకస్మిక ప్రయాణాలు చేస్తారు. ఫైనా న్సు, బ్యాంకుల నుంచి పెద్ద మొత్తం ధనం డ్రా చేసే విషయంలో జాగ్రత్త వహించండి. కుటుంబ సభ్యుల ఆరోగ్య నిమిత్తం ఖర్చులు పెరుగుతాయి.

**కుంభం :** ఉద్యోగస్తులకు కొత్తగా వచ్చిన అధికారులతో సత్సంబంధాలు నెలకొంటాయి. ఖర్చులు ఊహించినవి కావడంతో ఇబ్బంది లంతగా ఉండవు. ఉపాధ్యాయులు ఒత్తిడి, చికాకులను ఎదుర్కొంటారు. దీర్ఘకాలికంగా వేధిస్తున్న సమస్యలు పరిష్కా రమవుతాయి.

**మీనం :** బ్యాంకు చెక్కులు ఇచ్చే విషయంలో పునరాలోచన మంచిది. కుటుంబీకుల మధ్య స్వల్ప విషయమే చిలికి చిలికి గాలి వానలా మారుతుంది. ప్రేమికుల అత్యుత్సాహం అనర్థాలకు దారితీస్తుంది. రావలసిన ధనం వసూలు కావటంతో మీ ఆలోచనలు పలు విధాలుగా ఉంటాయి.

# జూలై 8న రాష్ట్రంలో 29 లక్షల ఇళ్ళపట్టాలు పంపిణీ

- గ్రామీణ ప్రాంతంలో లే అవుట్‌లు సిద్ధం
- గోదావరి నుండి విశాఖకు తాగునీరు డిపిఆర్ కు ముఖ్యమంత్రి ఆదేశం
- రాష్ట్రంలో మిడతల దండు లేదు
- జిల్లా ఇన్‌ఛార్జ్ మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు



విశాఖపట్నం : అర్హత ఉన్న ప్రతీ పేద వారికి ఇళ్ళ స్థల పట్టాల పంపిణీ జరుగుతుందని జిల్లా ఇన్ చార్జ్ మరియు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు వెల్లడించారు. సోమవారం వీఎంఆర్డిఏ చిల్డ్రన్స్ ఎరీనాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి గృహాలు ఉండాలనే ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. 25 లక్షల పట్టాలు ఇవ్వాలనుకుంటే ప్రస్తుతం 29 లక్షల మందికి ఇళ్ళపట్టాలు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. అర్హత ఉన్న వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవచ్చంటే విశాఖలో అదనంగా మరో 29 వేల మంది అర్హత గల లబ్దిదారులు ఉన్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో లే అవుట్లు సిద్ధంగా ఉన్నాయని, లబ్దిదారుల ఎంపికకు లాటరీ పూర్తి అయినదని పేర్కొన్నారు. ఇళ్ళ పట్టాల పంపిణీ జూలై 8వ తేదీన ఉంటుందన్నారు. టిడ్కో 43 వేల లబ్దిదారులను ఎంపిక చేస్తే అందులో 16 వేల మంది అనర్హులను తొలగించినట్లు వెల్లడించారు. లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి పారదర్శకంగా జరుగుతుందన్నారు. జిల్లాలో ఒక్క అంగుళం భూమి అన్యాక్రాంతం జరగదని చెప్పారు. భూ ఆక్రమణలపై ప్రభుత్వం సిట్ నియమించి నట్లు తెలిపారు. జనాభా వృద్ధి దృష్ట్యా తాగునీటి సమస్యపై చర్యలు తీసుకోవాలని పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు తమ అభిప్రాయాలు చెప్పినట్లు చెప్పారు. గోదావరి నుండి నేరుగా విశాఖకు తాగునీటిని తీసుకువచ్చేందుకు సవివరణ ప్రాజెక్టు రిపోర్టు అందజేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఎల్.జి. పాలిమర్స్ సంఘటనలో పోలీసు, రెవెన్యూ, అధికారులు అందరూ సమిష్టిగా పనిచేసినందుకు ఆయన అభినందించారు. మిడతల దండు ఆంధ్ర రాష్టంలో ప్రవేశించలేదని, అనంతపురం, శ్రీకాకుళానికి వచ్చినట్లు సోషల్ మీడియా వస్తే ఆ ఫోటోలను తెప్పించుకొని ఎంటమాలజి ప్రొఫెసర్లకు పంపిస్తే అవి జిల్లేడు మొక్కలపై ఉన్న మిడతలని చెప్పారు.

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వ భూములు ఎక్కడా అన్యాక్రాంతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఒక్క సెంటు భూమి కూడా ఇంత వరకు అన్యాక్రాంతం కాలేదన్నారు. ప్రభుత్వం పేదలకు ఇళ్ళపట్టాలు పంపిణీ చేస్తుందని చెప్పారు. రాజ్య సభ సభ్యులు విజయ సాయిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్. జగన్ మోహన్ రెడ్డి మంత్రులు, అధికారులతో ఢిల్లీ వెల్లనున్నారని జలశక్తి, మైన్స్, తదితర సమస్యలపైన, రాష్టానికి సంబంధించిన వివిధ ప్రాజెక్టులపైన చర్చిస్తారని చెప్పారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ బూడి ముత్యాల నాయుడు, పార్లమెంటు సభ్యులు ఎంవివి సత్యనారాయణ, బి.వి. సత్యవతి, ద్రోణంరాజు శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ వి. వినయ్ చంద్, శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, కె.భాగ్యలక్ష్మి, గుడివాడ అమర్ నాథ్, ఉమాశంకర్ గణేష్, ధర్మశ్రీ, తదితరులు పాల్గొన్నారు.



### ఏరియా ఆస్పత్రిలో

# పారిశుధ్య కార్మికులకు నిత్యావసర సరుకుల పంపిణీ

**గొలుగొండ జడ్పిటిసి అభ్యర్థి గిరిబాబు ప్రత్యేక చొరవ, పాల్గొన్న కొనేటి, సూపరింటెండెంట్**



పారిశుధ్య కార్మికురాలు కి సరుకులు పంపిణీ చేస్తున్న జడ్పిటిసి అభ్యర్థి గిరిబాబు తదితరులు

నర్సీపట్నం : కరోన వ్యాది అరికట్టడం లోనూ ఫ్రంట్ వారియర్స్ గా పనిచేస్తున్న ఏరియా ఆసుపత్రి సిబ్బందిని గుర్తించడం వారికి సహాయం చేయాల్సిన అవసరం రావడం ఎంతో ఆనందంగా ఉందని నియోజకవర్గంలోని గొలుగొండ మండలం వైఎస్ఆర్సిపి జడ్పిటిసి అభ్యర్థి సుర్ల గిరిబాబు అన్నారు. సోమవారం ఆస్పత్రిలోని సిబ్బందికి సెక్యూరిటీ గార్డ్ లకు బియ్యాన్ని , కిరాణా నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పట్టణ వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు కోనేటి రామకృష్ణ, ఏరియా ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ నీలవేణి పాల్గొన్నారు. ఇప్పటివరకు గ్రామాల్లోనూ పట్టణాల్లోనూ పని చేస్తున్న వారిలో ప్రథమ భాగం కార్మికులు, పారిశుద్ధ్య కార్మికుల దేనని వైయస్సార్ సిపి నాయకులు కొనియాడారు. ఈ సందర్భంగా సుమారు 38 మందికి పంపిణీ చేశారు. మరింత ఆదర్శవంతులు త్యాగమూర్తులు ఉంటే ఆస్పత్రిలో ఇంకా మిగిలిన సిబ్బందికి సహాయం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గొలుసు నరసింహ మూర్తి, షేక్ బాషా యాదగిరి శేషుకుమార్, బి.విజయ్‌కుమార్ , జాన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహారం, భోజనం ప్యాకెట్స్ పంపిణీ



విశాఖపట్నం : వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి ఏడాది కాలం పూర్తి అయిన సందర్భంగా వైసీపీ నాయకులు ధర్మాల ఆనంద్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో తాటిచెట్లపాలెం, ఆర్టీసీ కాంప్లెక్స్, రైల్వే స్టేషన్ రోడ్డు, రైల్వే న్యూ కాలనీ సాయిబాబా గుడి దగ్గిరలో సోమవారం సుమారు 450 మందికి అల్పాహారం, మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికి ఏంటో కొంత సేవ భావం ఉండాలన్నారు. స్వచ్చందంగా ముందుకు రావాలని కోరారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యి ఏడాది కాలంలో ఆయన ప్రవేశపెట్టిన పథకా లను సక్రమంగా అమలు జరుగుతూ ఎటువంటి అన్యాయానికి తోవ లేకుండా నేరుగా ప్రజలకే వాలంటీర్లు ద్వారా అందే విధంగా ఏర్పాటు చేశారని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పి.బాలు, కే.నీలకంఠం, డి.కృష్ణకాంత్ రెడ్డి, శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సేవామూర్తికి ఘన సన్మానం చేసిన

**వైసీపీ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్**



విశాఖపట్నం : వైసీపీ నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ కరోనా నేపథ్యంలో అనేకమందికి తన వంతుగా నిత్యావసర వస్తువులు అందజేసి పలువురి తో మన్ననలు పొందిన మాజీ పోలవరం ప్రాజెక్ట్ డిప్యూటీ ఇంజనీర్ గా పనిచేసిన వైసీపీ ఈస్ట్ మైనారిటీ ప్రెసిడెంట్ అజామ్‌అలీలికి శాలువా వేసి సన్మానించారు.

గత 3 నెలలుగా అనేకమంది పేదవారికి తన సొంత నిధులతో నిత్యావసర వస్తువులు అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. సేవా దృక్పథంతో యువత అవకాశం ఉన్న మేరకు ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమల్లో పాల్గొనాలని వంశీకృష్ణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పీతల గోవింద్, మదుపాడ రవికుమార్, ఖాదర్ బాబా పాల్గొన్నారు.

### జూన్ 30వతేదీ వరకు

## లాక్‌డౌన్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ

**జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి**

కాకినాడ : కోవిడ్-19 వ్యాప్తి నిరోధం కొరకు కేంద్ర హెూమ్ మంత్రిత్వ శాఖ దేశంలో లాక్ డౌన్ పొడిగిస్తూ జారీ చేసిన ఉత్తర్వుల కనుగుణంగా, జిల్లాలో సిఆర్పిసి సెక్షన్ 144 అమలును జూన్ 30వ తేదీ వరకూ పొడిగిస్తూ జిల్లా కలెక్టర్ డి.మురళీధరరెడ్డి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు జిల్లా వ్యాప్తంగా పొడిగించిన లాక్ డౌన్ కాలంలో ఒక ప్రదేశంలో నలుగురు అంతకు మించి వ్యక్తులు గుమిగూడటం నిషేధించారు. అలాగే అత్యవసర వైద్య సహాయం కొరకు మినహా మరే ఇతర పనులపై ప్రజలు రాత్రి 9 గం.ల నుండి మరుసటి రోజు ఉదయం 5 గం.ల వరకూ ఆరుబయట ప్రజా సంచారాన్ని నిషేధించారు. జిల్లాలో కంటైన్ మెంట్ జోన్ లుగా ప్రకటించిన ప్రదేశాలలో జూన్ 30వ తేదీ వరకూ పూర్తిగా లాక్ డౌన్ అమలు కొనసాగుతుందన్నారు.

కంటేన్మెంట్ జోన్లలో ఏ ఒక్కరినీ బయటికి గానీ, మరెవరైన లోపలికి రావడానికి అనుమతించబడదన్నారు. వైద్యం, నిత్యావసరాలు, అత్యవసరాల సరఫరాల కొరకు మాత్రమే కంటైన్ మెంట్ జోన్ లలో ప్రజల సంచారాన్ని అనుమతించడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

రాత్రి 9 గం.ల తరువాత ఆసుపత్రులు, ఫార్మసీలు తప్ప మరే షాపులు, ఎస్టాబ్లిష్మెంట్ లను తెరవకూడదని ఆదేశించారు. ద్విచక్ర వాహనం పై ఒకరు, నాలుగు చక్రాల వాహనాల్లో డ్రైవరు కాకుండా మరో ఇద్దరు వ్యక్తులు మాత్రమే ప్రయాణించాలని తెలిపారు. జిల్లా ప్రజలు అందరూ ఈ ఉత్తర్వులను కచ్చితంగా పాటించి, కోవిడ్-19 విపత్తు నియంత్రణ, ప్రజా పరిరక్షణ కొరకు జిల్లా యంత్రాంగం చేపడుతున్న చర్యలకు సహకరించాలని జిల్లా కలెక్టర్ తమ ప్రకటనలో కోరారు.

# రేషన్ కార్డుల పంపిణీ వేగవంతం

**జాయింట్ కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి**





విశాఖపట్నం : జిల్లాలో రేషన్ కార్డుల పంపిణీ వేగంగా జరగాలని జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో రెవెన్యూ, పౌర సరఫరా, సర్వే, జోనల్ కమిషనర్ ల తో నిర్వహించిన సమీక్షా సమావేశంలో రేషన్ పంపిణీ, రేషన్ కార్డుల పంపిణీ, భూముల సర్వే, ఇళ్ల పట్టాలు మొదలైన అంశాలపై ఆయన సమీక్షించారు. తెల్ల కార్డుదారులకు రేషన్ పంపిణీ వేగంగా పూర్తి చేయాలని అదే విధంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ కూడా వెంటనే పూర్తి చేయాలని పౌరసరఫరాల అధికారులను ఆదేశించారు. ఇళ్ల పట్టాల జాబితాను తక్షణం పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురికాకుండా నిఘా పెట్టి తగిన చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో లక్ష్మీ శివ జ్యోతి, జిల్లా సరఫరా అధికారులు నిర్మలా బాయి, శివ ప్రసాద్, జిల్లాలోని తాసిల్దార్ లు సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యువతకు స్ఫూర్తి సబ్బంహారి

**- నాగోతి శివాజీ**



మధురవాడ (విజయభాను) : మహా విశాఖ జోన్ 1 పరిధి 5వ వార్డు స్వతంత్ర నగర్ లో సోమవారం ఉదయం టిడిపి భీమిలి ఇంఛార్జి సబ్బంహరి 68 వ జన్మదిన వేడుకలు ఆ పార్టీ నాయకులు నిర్వహించారు, అనంతరం విశాఖ తెలుగు యువత ఆర్గనైజర్ సెక్రటరీ నాగోతి శివాజీ ఆధ్వర్యంలో సుమారు 100 మందికి పండ్లు మరియు బ్రేడ్ పంపిణీ చేశారు అలాగే స్వతంత్ర నగర్ మరియు వాంబే కోలనీ యువతకు క్రికెట్ కిట్లు, వాలీ బాల్ కిట్లు అందజేశారు.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి శివాజీ మాట్లాడుతూ సబ్బం హరి నేతృత్వంలో జీవీఎంసీ ఎన్నికలలో విజయం సాధిస్తామని. పార్టీ కోసం ప్రజాల శ్రేయస్సు కోసం ఎంతగానో కష్టపడుతున్నారని...

ప్రజల వెన్నంటే వుండి సేవలు అందించే వారిలో సబ్బం హరి ప్రముఖులు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షులు పిళ్లా నర్సింగ్ రావు, పోతిన సొంపాత్రుడు, బండయ్య, అప్పారావు, ప్రసాద్, పాత్రో, సుదర్శన్ రాజు, నాయుడు, సూర్యనారాయణ, హరి బాబు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మాజీ ఎమ్మెల్యే

## గవిరెడ్డి జన్మదిన వేడుక



దేవరాపల్లి : తెలుగుదేశం పార్టీ మాడుగుల నియోజకవర్గం ఇంచార్జీ, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు జన్మదిన వేడుకులు ఘనంగా జరిగాయి. నియోజకవర్గం పరిధిలోని చీడికాడ మండలం అప్పలరాజు పురం గ్రామంలో సోమవారం టీడీపీ నాయకులు మధ్య భౌతిక దూరం పాటిస్తూ జన్మదిన వేడుక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండల టీడీపీ నాయకులు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, గాలి రవికుమార్, కర్రి సింహాద్రప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఉద్యోగుల నిరసన



మధురవాడ (విజయభాను) : దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు సోమవారం కార్యాలయంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన నూతన విద్యుత్ బిల్లును వ్యతిరేకిస్తూ మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి పీఎంపాలెం విద్యుత్ సబ్ స్టేషన్ లో ఏఈఈ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిరసనలు తెలిపారు. అనంతరం నరేష్ కుమార్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర విద్యుత్ రెగ్యూలేటరీ కమిషన్ చైర్మెన్ ను, సభ్యులను నియమించెదని, కాని సవరణ బిల్లు ప్రకారము వీరి ఎంపిక కేంద్రం ఆదీనంలో కమిటీ నియమిస్తుంది

కనుక ఈ బిల్లు సమాఖ్య స్ఫూర్తికి వ్యతిరేకమని, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు, గృహ వినియోగదారులకు అమలు చేస్తున్న అనేక సబ్సిడీలు ఇకపై కేంద్రం నిర్ణయం మేరకు ఉంటుందని కనుక దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలి కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఈఈ నరేష్ కుమార్, లైన్ ఇన్స్పెక్టర్లు, లైన్ మెన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎపిఐఐసి ఐలా కంట్రాక్టర్ పై సమగ్ర విచారణ చేపట్టండి

**విలేఖర్ల సమావేశంలో వైసీపీ అధికార ప్రతినిధి బొద్దపు**



పరవాడఃపరవాడ మండలము ఈదులపాక బోనంగి పంచాయితీలో గల ఎపిఐఐసి ఐలా ఇండస్ట్రియల్ పార్క్ డవలఫ్ మెంట్ కోసం చేస్తున్న పనుల్లో అవినీతి అక్రమాలు ,అవకతవకలు ఉన్నతఅదికారులు అండదండలుతో కాంట్రాక్టర్ చేస్తున్న పనులుపై సమగ్రవిచారణ చేపట్టాలనీ వైసిపి పరవాడ అదికారప్రతినిథి బొద్దపు చిన్నారావు డిమాండ్ చేసారు.సోమవారము అయన తన స్వగ్రహంలో ఏర్పాటుచేసిన విలేఖర్లు సమావేశంలో అయన మాట్లడుతూ ఎపిఐఐసి ఐలా ఇండస్ట్రియల్ పార్క్ డవలఫ్ మెంట్ కోసం చేస్తున్న సెక్యూరిటి గార్డ్స్ ,గార్డెన్ పనులు,జంగిల్ క్లీనింగ్ మరియు మొక్కలు పెంపకం,మొక్కలకు అమర్చిన నెట్ బాక్స్ లు, లైటింగ్ మెయింటెనన్స్ పనులు ఒకే కాంట్రాక్టర్ నిర్వహిస్తున్నారనీ అన్నారు.


అ కంట్రాక్టర్ పనులు చేయకుండా పనిచేసినట్టు బిల్లులు పెట్టుకుంటున్నారనీ అయన తెలిపారు.అ కంట్రాక్టర్ కు ఐలా ఉద్యోగిమరియు పైన ఉన్న ఉన్నతాదికారులు కుమ్మకై ఒకనెలకు మూడులక్షలు నుండి ఐదు లక్షలు రూపాయలు వరకు ప్రభుత్వసోమ్ము గత రెండు సంవత్సరములుగా దుర్వినియోగానికి పాల్పుడుతున్నారనీ అయన ఘాటుగా విమర్శించారు. గత నెలలో బ్లీచింగ్ మరియు సోడియం హైపోరైడ్ చల్లించి కాంట్రాక్టర్ కి ఎక్కువ లబ్దిపోందేవిధంగా ఐలా ఉద్యోగిసహకరిస్తున్నాడనీ అయన విమర్శించారు.

ఐలాపార్క్ లో 1100స్కెవెరు లీజుపోందాలంటే నెలకు సుమారు25000 రూపాయాలు చెల్లించాలన్నారు.ప్లాట్ నెంబర్ 124లో అన్ అదరైజడ్ గా లీజుకిఇచ్చి ఐలాఉద్యోగి లబ్ది పోందుతున్నాడనీ అన్నారు. పరవాడ ఐలా చైర్మన్ భవనాన్ని పనిచేయిస్తున్నకాంట్రాక్టర్ ఉన్నతాదికారులు అండదండలుతో సొంతభవనంగా వినియోగించు కుంటున్నారనీ విమర్శించారు.

పైన తెల్పిన పనులుపై జిల్లాకలెక్టర్ మరియు ఉన్నతాధికారులు సమగ్రవిచారణచేసి కాంట్రాక్టర్ ని, ఐలా ఉద్యోగిని సహకరిస్తున్న ఉన్నతాధికారులుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనీ వైసిపిపరవాడ అదికారప్రతినిది బొద్దపుచిన్నారావు కోరారు.ఈకార్యక్రమంలో మేడిశెట్టి వెంకటరావు,బొద్దపు వెంకటరమణతదితరులు పాల్గొన్నారు.

## మూడో విడత చందన సమర్పణకు

# సిద్ధమౌతోన్న చందనం



సింహాచలం: శ్రీ వరాహాలక్ష్మీ నారసింహ స్వామి వారికి మూడో విడత చందన సమర్పణ కు అధికారులు చందనం సిద్ధం చేయిస్తున్నారు.

అందులో భాగంగా సిబ్బంది చే చందనం అరగదీసి బద్రపరుస్తున్నారు సిద్ధంచేసిన మూడుమణుగుల చందనం లో సుగంధ ద్రవ్యాలు మిళితం చేసి వచ్చే జ్యేష్టపౌర్ణమినాడు స్వామికి సమర్పనించనున్నారు.

# నగరపాలక సంస్థ పరిధిలో పారిశుధ్య పనులు ఆకస్మిక తనిఖీ



కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కమిషనరు మరియు కాకినాడ స్మార్ట్‌సిటి కార్పోరేషన్ లిమిటెడ్ సి.ఈ.ఓ. ఎం.డి. స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఐ.ఏ.ఎస్, వారు సోమవారం ఆకస్మిక తనిఖిలలో భాగంగా ఉదయం6 గంటలు నుండి నగరపాలక సంస్థ పరిధిలో 5,6,మరియు 7వ శానిటరీ సర్కిళ్లలో పారిశుధ్యం పనులును పరిశిలించినారు. స్థానిక జగన్నాధపురం జే.రామారావుపేట ప్రాంతములోని జరుగుచున్న పారిశుధ్య పనులను పరిశిలించి నారు. ఆసందర్భంగా సదరు ప్రాంతంలో ఇంటికి ఇంటికి మధ్య ఉన్న ఖాళీ స్థలంలో చెత్త ఎక్కువగా ఉండుట గమనించి సదరు ఖాళీ స్థలం యజమానులకు నోటేసులు ఇచ్చి వారి స్థలములను పరిశుభ్రంగా ఉంచుకొనేలా తెలియజేయాలని ప్రజారోగ్య విభాగాధికారి పి.ప్రశాంత్ మరియు సదరు ప్రాంత శానిటరీ ఇన్స్పెక్టర్ కె.సత్యనారాయణను ఆదేశించినారు. అదేవిధంగా నగర ప్రజలు రానున్న వానాకాలం,మరియు ప్రస్తుతము ఉన్న కరోనా వైరస్ వ్యాప్తి దృష్ట్యా పరిశరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. అదేవిధంగా ఖాళీస్థలంలోని పేరుకున్న చెత్తను సంభందిత యజమానులు తొలగించాలని లేని యెడల నగరపాలక సంస్థ ప్రజారోగ్య విభాగము వారు సదరు చెత్తను శుభ్రపరచి అందుకు అగు ఖర్చును యజమానుల నుండి వసూలు చేయాలని ఆదేశించినారు. తదుపరి దుమ్ములపేట వద్ద స్మార్ట్ సిటి నిదులతో నిర్మా ణం చేయ తలపెట్టిన బ్రిడ్జి పనులను పరిశీలించారు. అందుపై సిబ్బందికి సూచనలు జారీ చేయుచూ బ్రిడ్జి నిర్మాణంను అత్యున్నత ప్రమాణ ములతో వేగంగా పూర్తిచేసి కాకినాడ నగరము నకు పేరు తెచ్చే విధంగా ఉండాలని తెలిపారు. తదుపరి స్థానిక బోట్ క్లబ్ పార్క్ నందు జరుగుచున్న అభివృద్ధి పనులను పరిశీలించి పనులు వేగవంతంగా పూర్తిచేసి నగరములోని అన్ని ఉద్యానవనాల కన్నా విభిన్నంగా ఉండే విధంగా ప్రజలకు అన్ని సౌకర్యాలతో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా బోట్ క్లబ్ పార్క్ ను సుందరీకరించాలని తెలుపుచూ, నగరప్రజలను ఉద్దేశించ్ని రానున్న వానాకాలం దృష్ట్యా వారు తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను స్మార్ట్ సిటి నిధులతో ఏర్పాటు చేయబడిన మైకులు, ఎల్.ఈ.డి.స్క్రీన్ల ద్వారా అవగాహన కల్పించుచున్నామని నగర ప్రజలు అందరు సహకరించి విధిగా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని తెలియచేశారు. ఈ పర్యటనలో కమిషనర్ వారితో పాటు ప్రజారోగ్య విభాగాదికారి పి.ప్రశాంత్ సూపరిం టెండెంట్ ఇంజనీర్ పి.సత్యనారాయణ రాజు స్మార్ట్ సిటి సిబ్బంది, ఇతర సిబ్బంది హాజరయ్యారు.

# మెప్మా మిషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన విజయలక్ష్మి



కాకినాడ : పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) నూతన మిషన్ డైరెక్టర్‌గా వి.విజయలక్ష్మి సోమవారం మెప్మా రాష్ట్ర ప్రధాన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆడిట్ విభాగంలో జాయింట్ డైరెక్టర్గా ఉన్న వీరిని మెప్మా మిషన్ డైరెక్టర్‌గా నియమిస్తూ ప్రభుత్వం ఉతర్వులు జారి చేయడం జరిగింది.

మెప్మా మిషన్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించేందుకు వచ్చిన వి. విజయలక్ష్మికి మెప్మా అదనపు మిషన్ డైరెక్టర్ శివ పార్వతి, ఫైనాన్సు మేనేజర్ బి. విజయ భారతి, పరిపాలనఅధికారి ఎన్. అమరయ్య సాదర స్వాగతం పలికి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా పుష్ప గుచ్చాలు అందజేసి శభాకాంక్షలు తెలియ జేసారు. ఈ సందర్భంగా వి.విజయలక్ష్మి మాట్లా డుతూ మెప్మా మిషన్ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టడం సంతోషంగా ఉందని పేదరిక నిర్మూ లన, స్వయం సహాయక సంఘాల బలోపేతంతో పాటు గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యంగా ప్రవేశపెట్టిన నవరత్న పథకాలలో భాగమైన వైఎస్సార్ ఆసరా, చేయూత, వైఎస్సార్ వడ్డీలేని ఋణాలను పారదర్శకంగా మరియు వ్యూహా త్మకంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని తెలియజేసారు.

అలాగే రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు అయ్యే అన్ని పథకాలను అర్హులైన పట్టణ పేదలకు అందేలా తగు చర్యలు తీస్కొని పట్టణ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు.

# కరోనా పై మణిభూషణ్ దర్శకత్వంలో యమగండం షార్ట్ ఫిలిం




విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం వారి నిర్వహణలో దిగ్విజయంగా నడుస్తున్న టీవీ టూరిజం ...వరల్డ్ ఫస్ట్ ఇనిషియేటివ్ ఎంటర్టైన్మెంట్ ఛానల్ హెచ్‌డి వెబ్ ఓరిజినల్స్ లో బాగంగా సరికొత్త కథనం ... యమగండం - ఏ కాంటెంపరరీ హారర్ షార్ట్ ఫిలిం ...నాలుగు సార్లు రాష్ట్ర ప్రభుత్వ అవార్డు గ్రహీత మణి భూషణ్ గారి దర్శకత్వం లో - సుమారు నాలుగు గంటల లోనే షూటింగ్ జరుపుకొని ...సోషల్ మీడియాలో రిలీజ్ అయ్యింది ...ఈ చిత్రం కరోనా నేపథ్యం లో ...ప్రజలను అవగహన పరచడానికి తీశామని ...ఇంటికి పరిమితమైన ఒక యువకుడి పరిస్థితి ఎలా ఉంటోందో కళ్ళకు కట్టినట్లు చూపించే ప్రయత్నం అందరి మన్నలను పొందింది అని...

ఈ చిత్రం లో తన నటన తో అలరించిన ఆదిత్య భూషణ్ కు మంచి భవిష్యత్తు ఉందని , తన ఎడిటింగ్ ప్రతిభ తో ఫీల్ ను కలిగించిన శ్రీమతి నీరజ, తనదైన శైలి తో చిత్ర విజయానికి కారకుడైన ,మంచి అభిరుచి కలిగిన దర్శకుడు మణి భూషణ్ గారు విజయం సాధించారు. తొమ్మిది నిమిషాల నిడివి గల ఈ చిత్రానికి ఎంతో మంది ప్రముఖుల ప్రశంసలు పొందింది అని ఈ సందర్భగా తెలియజేసారు. ఈ కరోనా లాక్ డౌన్ సమయం లో నిబంధనలు పాటిస్తూ వారు తీసిన ఈ చిత్రం సామాజిక మాధ్యమాల లో ప్రభంజనమ్ సృష్టిస్తుంది అని శ్రేయోభిలాషులు తెలియపరిచారు. ఈ చిత్రాన్ని చూడాలంటే ఈ యూట్యూబ్ లింక్‌ద్వారా చూడొచ్చని తెలియపరిచారు ...ప్రతి ఒక్కరు ఈ చిత్తాన్ని చూసి సామజిక చైతన్యపొంది కరోనా నుండి కాపాడుకోవాలని కోరారు.

## రిక్షా కార్మికులకు, భవన నిర్మాణ కార్మికులకు,గర్భిణీలు, శిశువుల తల్లులకు

# శ్రీ స్వామి స్వచ్ఛంధ సేవా సంస్థ ఆహార పొట్లాలు పంపిణీ



విశాఖపట్నం : అన్నార్తుల ఆకలి తీర్చడం కోసం.. 72 రోజులుగా..శ్రీ స్వామి వివేకానంద సంస్థ సేవా కార్యక్రమాలు... రిక్షా కార్మికులకు, భవన నిర్మాణ కార్మికులకు, హమాలీలకు, గర్భిణీలకు, శిశువుల తల్లులకు, మరియు వారి సహాయకులకు.. శ్రీ స్వామి వివేకా నంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆహార పొట్లాలు పంపిణీ చేసింది. వీరితో పాటు..కూరగాయలు అమ్మే రైతులకు, ప్రజల ఆరోగ్యం కోసం శ్రమించే పారిశుధ్య సిబ్బందికి, ప్రజాసేవలో రాత్రి పగలు కష్టపడు తున్న పోలీసులకు, ఆరోగ్య సిబ్బందికి, జీవన ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న క్యాబ్ డ్రైవర్లకు, చేపలు అమ్ముకుని జీవనం సాగించే మత్స్యకార మహిళలకు, రోడ్లపై జీవనం సాగించే అనాధలకు...

ఆహార పొట్లాలు, రాగి జావ అందజేశారు. లాక్ డౌన్ కారణంగా ఏ ఒక్క నిరుపేద ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో నిరంతరాయంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఆహార ప్యాకెట్లు పంపిణీ తోపాటు.. స్థానికంగా ఉన్న ప్రతీ నిరుపేదల ఇంటికే వెళ్లి.. బియ్యం బస్తాలు, కందిపప్పు, పంచదార, నూనె ప్యాకెట్లు, పాల ప్యాకెట్, సబ్బులు రొట్టెలు, పాల ప్యాకెట్లు, కూరగాయలు, ఇతర నిత్యావసర వస్తువులు అందజేస్తున్నా మన్నారు.

# వాలాబులో 450 మందికి బియ్యం, కూరగాయలు పంపిణీ

దేవరాపల్లి : మండలంలోని వాలాబు గ్రామపంచాయతీలో స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోడెల నాని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ అభ్యర్థి కోల వెంకటరమణ (గోపి)తమ సొంత నిధులు 40 వేల రూపాయలుతో సుమారు 450 కుటుంబాలకు ఏర్పాటు చేసిన బియ్యము కాయగూరలు గ ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు బూడి ముత్యాలనాయుడు పంపిణీ చేశారు.

వాలాబు గ్రామంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో దేవరాపల్లి మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కర్రీ సత్యం, దేవరాపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బూరె బాబురావు, దేవరాపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గూడుపు రాము, పోడెల నాని, కోల గోపి, కాటిపాము నాయుడు, కిల్లానా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## జిల్లాలో నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న

# నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డి.మురళీధర్‌రెడ్డి



కాకినాడ : జిల్లాలో నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి సంబంధిత శాఖాధి కారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలక్టర్ కార్యాలయంలో కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి అధ్యక్షతన నాడు-నేడు, సామాన్య ప్రజలకు ఇసుక సరఫరా లో ఎదురౌతున్న సమస్యలు, నివారణ చర్యలు, సిమెంట్, సిరామిక్ రంగాల సంబంధిత అధి కారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో చేపడుతున్న నిర్మాణపనుల పై ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. కాబట్టి ప్రాధాన్యత అంశాలు అనుగుణంగా నిర్మాణ పనులు వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా నిర్మాణాలు చేపడుతున్న సంబంధిత ఎమ్ ఇఓలు, హెచ్ఎమ్ లు నిర్లక్ష్యం విడిచి పెట్టి తిరిగి పాఠ శాలలు పారంభించే నాటికి నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు. అలక్ష్యం వహించిన వారి పై కఠిన చర్యలు తప్పవని కలక్టర్ తెలిపారు.

అదే విధంగా పాఠశాలల్లో జరిగిన నిర్మాణానికి ఇసుక కొరత లేకుండా సరఫరా చేయాలన్నారు. ఈ రోజు నుండి ఒక వారం రోజుల పాటు సామాన్య ప్రజలకు, నాడు-నేడు కార్య క్రమంలో చేపట్టే నిర్మాణ పనులు మినహ, ప్రభుత్వ, ప్రైవేట్ ఇసుక బల్క్ ఆర్డర్లు నిలిపి వేయాలని జిల్లా ఇసుక అధికారినికి కలక్టర్ సూచించారు. ఇసుక ర్యాంక్స్ వద్ద సిసి కెమెరాలు, వెయింగ్ మిషన్లు సక్రమంగా పనిచేసే విధంగా చూడాలన్నారు. ఇసుక డిపోలకు చుట్టూ పెన్సింగ్ వేయాలని జిల్లా ఇసుక అది. కారికి కలక్టర్ సూచించారు. అదేవిధంగా నాడు-నేడు నిర్మాణపనుల్లో భాగంగా సిమ్మెంట్ సరఫరా చేసే వారి పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్పోరేట్ పాఠశాల లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినందున పాఠశాలల్లో చేపడుతున్న నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ వీలు లేదని కలక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జెసి(ఆర్) జి.లక్ష్మీశ, జెసి(డి) కీర్తి చేకూరి, కాకినాడ నగర్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జెసి(డబ్ల్యూ ) జి.రాజకుమారి, ఎస్.ఇ బి అడిషనల్ ఎస్.పి సుమిత్ గరుడ, డిఇఓ ఎస్ అబ్రహం, పిఓ ఎస్ఎస్ఎ బి.విజయ్ కుమార్, పరిశ్రమల శాఖ జి.ఎమ్ బి.శ్రీనివాస్, ఎస్.ఇ ఆర్ డబ్ల్యుఎస్ గాయిత్రిదేవి, ఎస్.ఇ పంచాయితీ రాజ్ నాగ రాజు, జిల్లా ఇసుక అధికారి బి.రవికుమార్, ఎడి మైన్స్ డివిఆర్ కుమార్, కెసిపి, పెన్నా, భవ్య సిమెంట కం పెనీ ప్రతి నిధులు, రాక్ సిరామిక్, అపర్ణ కం పెనీల ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌లో

# వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలు ప్రారంభం





పెద్దాపురం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో శనివారం వైఎస్ఆర్ రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలలో పండుగ వాతావరణం కనిపించింది. మర్లావ గ్రామంలో ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రానికి సామర్లకోట పిఏసీఎస్ అధ్యక్షులు దవులూరి దొరబాబు, వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, మండల స్థాయి అధికారులు, రైతులు పాల్గొన్నారు. కోవిడ్-19 సూచనలు పాటించి కార్యక్రమం నిర్వహించారు. కేంద్రంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ స్టాల్స్ ను,కియోసిక్ మెషీన్ పిఏసీఎస్ అధ్యక్షులు దొరబాబు, రైతులు తిలకించారు. అనంతరం ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు భరోసా కేంద్రాలు పనిచేసే విధానాలపై ముఖ్యమంత్రి ప్రసంగాన్ని విన్నారు. ఈ సందర్భంగా పిఏసీఎస్ అధ్యక్షులు దొరబాబు మాట్లాడుతూ వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతాంగానికి ఎప్పటికప్పుడు వారి అవసరాలను తీర్చడానికి ఈ కేంద్రాలు ఎంతో ఉపయోగ పడతాయనిఅన్నారు. గ్రామ సచివాలయాలకు అను బంధంగా ఈ కేంద్రాలు పనిచేస్తాయని తెలిపారు.పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం, రైతులకు నిరంతర శిక్షణ ప్రక్రియ జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ రంగం లో విప్లవాత్మక మార్పులు తెచ్చే దిశగా ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ రత్న ప్రశాంతి, ఏవో ద్వారకా దేవి,ఎంపిడివో ఏ.రమణారెడ్డి, తహశీల్దార్ బి.శ్రీదేవి, పశు సంవర్ధక శాఖ ఎడి శ్రీనివాస్,వెటర్నరీ డాక్టర్ నవీన్, ఈవోపీఆర్డీ హిమ మహేశ్వరి, వ్యవసాయ, పశు సంవర్ధక శాఖల సిబ్బంది, గ్రామ సచివాలయాల సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు మార్కెట్ సమస్యల పరిష్కారానికి కృషి - పైలా ప్రసాదరావు

దేవరాపల్లి : గ్రామీణ రైతులు సమైక్యంగా తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మాడుగుల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు అన్నారు. ఆదివారం ఆయన పలువురు రైతుల వినతి మేరకు మండల కేంద్రం దేవరాపల్లిలోని హోల్ సేల్ కూరగాయల మార్కెట్ ను సందర్శించి రైతులతో మాట్లాడారు. రైతు ప్రతినిధులు స్థానికంగా మార్కెట్ లో నెలకొన్న సమస్యలను కూలంకషంగా వివరించారు. గత కొన్నాళ్ళుగా ఆందోళన చేస్తున్న రైతులు తమ సమస్యలను పైలాకు తెలిపారు. హోల్ సేల్ వ్యాపారులు సిండికేట్ అయిపోవడం, ఉత్పత్తులను నిల్వ చేసే వసతి సౌకర్యంతో పాటు , సరైన రీతిన రవాణా సౌకర్యం లేకపోవడం మూలంగా తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. ఐదు వందల రూపాయల్ పలికే కేట్ వంకాయలు యాభై రూపాయలు కూడా రావడం లేదని..తమ కష్టం అంతా బూడిదలో పోసిన పన్నీరు అవుతుందని ఆందోళన వ్యక్తం చేసారు. రైతులు నేరుగా అమ్ముకునే విధంగా ప్రభుత్వం కార్డులు ఇవ్వాలని కోరారు. దేవరాపల్లి మండలంతో సహా చుట్టుపక్కల అనేక గ్రామాలకు ఈ మార్కెట్ ప్రధాన కేంద్రంగా కూరగాయల వ్యాపారం సాగుతున్నా ప్రభుత్వం సరైన రీతిన స్పందించడం లేదని తెలిపారు. కరోన లాక్ డౌన్ మూలంగా పరిస్థితి మరింత ఘోరంగా తయారయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ రైతుల సమస్యలను ఉన్నతాదికార్లు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు.

రైతులే రిటైల్ అమ్మకాలు చేసుకునే వీలుగా గుర్తింపు కార్డులు మంజూరు, ఉత్పత్తుల నిల్వకు కోల్డ్ స్టోరేజి లాంటి వసతితో పాటు, పెద్ద మార్కెట్లకు వెళ్లేందుకు వాహన రవాణా సౌకర్యం ప్రభుత్వం కల్పించే దిశగా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పైలా ప్రసాదరావు హామీ ఇచ్చారు. సమిష్టిగా రైతులు ముందుకు వస్తే దేవరాపల్లిలో కోల్డ్ స్టోరేజి ఏర్పాటు దిశగా ఆలోచన చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి వ్యవసాయ కార్మిక సంఘం విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి వెంకన్న, పరవాడ రవి, గణ్రెడ్డి కొండలరావు, విస్సరపు వెంకటేష్, అల్లు అబద్ధం, తేడా చిన్న తదితరులు పాల్గొన్నారు.

# 11 మంది కోడిపందెం రాయుళ్లు అరెస్ట్



దేవరాపల్లి : మండలంలోని వాకపల్లి గ్రామ శివారు బుగత వారి కళ్లాలు వద్ద జరిగిన కోడి పందలాటపై పోలీసులు మెరుపు దాడి చేశారు. వాకపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం కోడి పందాలు ఆడుతున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందడంతో ఎస్ ఐ పి. నరసింహమూర్తి దాడి చేసి పట్టుకున్నారు. బహిరంగ ప్రదేశాల్లో ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా డబ్బులు, కోడిపుంజులు పనంగా పెట్టి పందం ఆడుతుండగా 2 వేల రూపాయలు 11 మందిని అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ ఐ తెలిపారు. ఆయన వెంట సిబ్బంది రాము, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

# పరవాడలో ఘనంగా బండారు జన్మదిన వేడుకలు



పరవాడ: వైసిపి రాష్ట్ర సిఇసి సభ్యులైన పైలశ్రీనువాసురావు ప్రియ శిష్యుడు, మంచితనానికి మారుపేరు, గణేష్ యూత్ మరియు బొంకులదిబ్బయూత్ సభ్యులుకు కష్టకాలంలో నీనుఉన్నాను అంటూ ముందుకువచ్చే నాయకులు బండారు రామారావు జన్మదిన వేడుకులు సోమవారము పరవాడ వైసిపి పార్టి కార్యలయంలో అంగ రంఘ వైభవంగా జరిగాయి. ముందుగా కేక్ కట్ చేసి నాయకులు,కార్యకర్తలుకు పంచిపెట్టారు. వైసిపి సిఇసి సభ్యులు పైల శ్రీనువాసురావు, వైసిపి జిల్లాప్రదాన కార్యదర్శి చుక్కరామునాయుడు, వైసిపి మండలపార్టి ప్రెసిడెంట్ సిరపురపు అప్పలనాయుడు, యువజనవిభాగం అద్యక్షులు పెదిశెట్టిశేఖర్ ,పెందుర్తి మార్కెట్ కమిటివైస్ చైర్మన్ పైల జూనియర్ అప్పలనాయుడు,చల్లా కనకారావు, కూండ్రపు సీతారామయ్య తథితర్లు బండారు రామారావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరము పైలశ్రీనువాస్ మాట్లడుతూ వైసిపి పార్టి బలోపేతానికి అహర్నిసులు కష్టంచి పనిచేసిన నాయకుడు బండారురామారావు అని అన్నారు. అయన ఇటువంటి జన్మదిన వేడుకులు మరిన్నీ జరుపు కోవాలని అకాక్షించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి సన్యాశిరావు, పైల అక్కునాయుడు(అర్ఇసియస్),పైలనరేష్ మరియు బొంకులదిబ్బయూత్ సభ్యులు, గణేష్ యూత్ సభ్యులు తథితర్లు పాల్గొన్నారు.

# ఆటోస్టాండ్ ని ప్రారంభించిన ఎస్ఐ శ్రీనివాస్



మధురవాడ (విజయభాను) : జివియంసి ఐదో వార్డు పరిధి సి ఐ టి యు మధురవాడ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా ఆటోస్టాండ్ ని ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పిఎం పాలెం లా అండ్ ఆర్డర్ ఎస్ ఐ శ్రీనివాస్ మహంతి పాల్గొని ముందుగా హనుమాన్ విగ్రహానికి పూల మాలలు వేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఊరికి శివారు ప్రాంతంలో ఉన్నటువంటి పరదేశి పాలెం ప్రాంతంలో చాలా కుటుంబాలు రాజీవ్ గృహకల్ప లో నివాసం ఉంటున్నారని వారందరికీ అత్యవసర సమయాల్లో ఉపయోగ పడేందుకు ఇటువంటి ఆటో స్టాండ్ నియమించడం చాలా అవసరమని అభిప్రయపడ్డారు, ఆటో స్టాండ్ డ్రైవర్లకు కాలనీ ప్రజలు చేయూతనిస్తూ సౌకర్యాలను తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు అలాగే ఆటో డ్రైవర్లు కూడా స్వీయ రక్షణ జాగ్రత్తలు పాటిస్తూ చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో నగర ఆటో, రిక్షా ప్రధాన కార్యదర్శి డి. అప్పలరాజు, సిఐటియు నగర గౌరవ అధ్యక్షులు సత్యనారాయణ, సిఐటియు నగర ప్రెసిడెంట్ పి. రాజ్ కుమార్, కాలనీ ప్రెసిడెంట్ ఉమాదేవి, ఆటో యూనియన్ అధ్యక్షులు సూరిబాబు, సెక్రెటరీ రాంబాబు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## దళిత శ్మశాన వాటిక
# అక్రమదారుని పై చర్యలు తీసుకోవాలి



మాడుగుల : యం.కోటపాడు గ్రామంలో ధళితు శ్మశాన వాటిక ఆక్రమణులు వెంటనే తోలగించాలని అక్రమ దారుని పై చర్యలు తీసుకోవాలని సోమవారం వి మాడుగుల మండలం తహసీల్దార్ కార్యాలయం,సామాజిక దూరం పాటించి మాస్క్ కట్టుకోని వ్వవసాయకార్మికసంఘం ఆద్వర్యంలో ధలితులు సామాజిక దూరం పాటించినిర్సన తెలిపారు. అనంతరం వ్వవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి డి వెంకన్న సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు కె భవాని ,%జ×ుఖ% ,డివిజన్ నాయకులు రోంగలిదేముడునాయుడు ,మట్లాడుతూ తాతదండ్రులు నుండి ఉపయోగించుకుంటున్న శాస్మశాన వాటికను కొంతమంది భూస్వాములు భూదహంతో అక్రమంగా ఆక్రమించి ప్రోక్లైయనర్ పెట్టె సదును చేయడం జరిగిందని తెలిపారు శనివారం గ్రామ సచివాలయంలో అది కారులకు పిర్యాదు చేసిన నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్వహరించి పట్టిపట్టనట్టు వ్వహరించి పట్టించుకోలేదని తెలిపారు తప్పనిసరి పరిస్థితుల్లో ధళితులు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిర్సన తెలపడం జరిగిందని అన్నారు తహసీల్దార్ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్ కు వినతిపత్రం అందించారు అధికారులు వెంటనే స్పందించి వెంటనే అక్రమణదారుని తోలగించి అక్రమణదారుని పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేసారు ఇప్పటికైన అధికారులు స్పందించకుంటే ప్రత్యేక ప్రతిఘటన కు పూనుకూంటామని స్పష్టం చేసారు అనంతరం డిప్యూటీ తహసీల్దార్ వారు మాట్లాడుతూ ,సర్వేయర్ ను వెంటనే పంపించి సర్వేచేయించి జిల్లా కలెక్టర్ ద్రుష్టి కితీసుకోని వెళ్లి పరిష్కారం చేస్తామని హమి ఇచ్చారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ సియ్యాద్రిశివకూమార్, మట్టాసిల్కుబాబు మట్టాపోతురాజు దట్టిసూరిబాబు (మాజీ సర్పంచ్) సత్యాడ దేముడు అధికసంఖ్యలో ధళత యువకులు పాల్గొన్నారు.

# ఐ.సి.డి.ఎస్ అర్బన్ -1 సిడిపిఓగా డాక్టర్ కనక దుర్గా



కంచరపాలెం : ఐ.సి.డి.ఎస్ అర్బన్ -1 సిడిపిఓ గా డాక్టర్ కనక దుర్గా నియమితు లయ్యారు. ఈమేరకు ఆర్ .అండ్ .బి కూడలి ఐ .సి.డి.ఎస్ అర్బన్ -1 కార్యలయంలో సోమవారం ఉదయం ఆమే బాద్యతలు స్వీకరించారు. ఇటివలే అర్బన్ -1 సిడిపిఓ గా విదులు నిర్వహించి ఎస్ .పద్మవతి ఇటివలే పదవీ విరమణ చేయడంతో సిడిపిఓ గా డాక్టర్ కనక దుర్గా ను నియమిస్తూ అదికారులు ఉత్తర్వులు జారీ చేశారు.ఈ మేరకు పద్మవతి చేతుల మీదుగా ఆమే బాద్యతలు తీసుకున్నారు. పి.హెచ్ .డి పూర్తి చేసిన డాక్టర్ కనక దుర్గా 1993 స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఈఓ గా విధుల్లో చేరారు.

అనంతరం డి.ఆర్ .డి.ఎ డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా విశాఖ , విజయనగరం జిలాల్లో పని చేసారు. ప్రస్తుతం ప్రాంగణం డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా విదులు నిర్వహిస్తున్న ఆమేకు ఐ.సి.డి.ఎస్ అర్బన్ -1 సిడిపిఓ గా పదోన్నతి లభించింది. సిడిపిఓ బాద్యతలు స్వీకరించిన ఆమేకు పుర్వ సిడిపిఓ పద్మవతి తో పాటుగా అర్బన్ -1 సూపర్ వైజర్ లు పుష్ప గుచ్చాలు అందజేసి అబినందనలు తెలిపారు.

అంతకు ముందు బాద్యతలు స్వీకరించిన ఆమే సూపర్ వైజర్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

# పరిసరాల పరిశుభ్రత ద్వారా ఆరోగ్యం
## - ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ



చోడవరం : సమాజంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తి గత పరిశుభ్రత అలవరచుకోవడం ద్వారా మెరుగైన ఆరోగ్యం పెంపొందించుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. మండలంలోని వెంకన్నపాలెం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన సంపద తయారీ కేంద్రాన్ని సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వై.సి.పీ జిల్లా కార్యదర్శి ఏడువాక సత్యారావు, మండల పార్టీ అధ్యక్షులు పల్లా నరసింగరావు, మాజీ సర్పంచ్ మొల్లి సోమునాయుడు, మాజీ ఎంపీటీసీ గోవింద, పార్టీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు
# 6,000 జ్యూస్ బాటిల్స్ వితరణ చేసిన ఐటిసి



విశాఖపట్నం : జూన్-1:- ఒక వైపు నుండుటెండలు, మరొక వైపు కరోనా వైరస్ వ్యాప్తి నెలకొన్న ప్రస్తుతవాతావరణ పరిస్థితుల్లో ప్రాణాలను కూడా లెక్క చేయకుండా నిధులు నిర్వర్తిస్తున్న పారిశుధ్య కార్మికుల వెతలను చూసి చలించి మండుటెండల్లో నారి దాహార్తిని తీర్చి శక్తి నిచ్చే 6000 జ్యూస్ బాటిల్స్ ను ఐ.టి.సి. కంపెనీ మేనేజర్ మరియు ఇండస్ట్రీ అఫైర్స్ ఫణిబాబు, జి. రామ్మూర్తి బ్రాంచి మేనేజర్ చేతులు మీదుగా జి.వి.యం.సి. అదనపు కమిషనర్ డా. సన్యాసిరావు కు అందచేశారు. ఐ.టి.సి. కంపెనీ మంచి మనస్సుతో చేసిన సహాయానికి అదనపు కమీషనర్ మనఃపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రతి అమ్మ కు అవ్వకు ఆసరా కల్పించేందుకే ఈ పెన్షన్ కానుక
## 51వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి రేయ్యి వెంకటరమణ



కంచరపాలెం : ప్రతి అమ్మ కు అవ్వకు ఆశరా కల్పించేందుకే ఈ పెన్షన్ కానుకను వైసీపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని 51 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి రేయ్యి వెంకటరమణ పేర్కొన్నారు. ఈ మేరకు కళింగ్ నగర్ వద్ద లబ్ది దారులకు గ్రామ వాలంటరీల ఆధ్వర్యంలో సోమవారం ఉదయం ఈ పెన్షన్ కానుకను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడ్డ నెల రోజుల్లోనే యుద్ధ ప్రాతిపదికన ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రారంభించిన పెంఛన్స్ ను, ప్రతి ఒక్కరికీ పెంఛన్ ఒక చేయూతగా ఉండేలా ప్రతి అమ్మ కు అవ్వకు ఉపయోగ పడేలా ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన ఈ పెన్షన్ కాను కను ప్రతి వృద్ధాప్య పెన్షన్ దారులకు మరయు అన్ని విధాలా పెన్షన్ లబ్ధిదారులకు వారి యొక్క ఇంటింటికీ వెళ్లి పెంఛన్స్ ను స్వయంగా అందజేసే విదంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించాలి



ములగాడ : పార్టీలకు అతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందించాలని 59వ వార్డు తెదేపా కార్పోరేటర్ అభ్యర్థిని లాలం లావణ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం వార్డులోని సచివాలయం సిబ్బందిని ఆమె కలిసి ఫించన్ల సమస్యను వివరించారు. లేనిపోని కారణంతో అర్హులకు అనర్హతవేటు వేసి వైకాపా ప్రభుత్వానికి అనుకూలలకు పింఛన్లు అందజేయడం మంచి పద్ధతికాదని అన్నారు. తెదేపా ప్రభుత్వం హాయంలో పేదల సంక్షేమం కోసం ఎన్నోపథకాలు ప్రవేశపెట్టి పార్టీలకు అతీతంగా అర్హులందరికీ అందజేసామని, ఇప్పుడు వైకాపా ప్రభుత్వం కక్షదోరణి అవలంబిస్తుందని, అనుకూలలకు ఒకలాగ, మిగిలిన వారిని ఒకలాగ చూసి ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. సచివాలయ సిబ్బంది అర్హులను గుర్తించి ప్రభుత్వ పథకాలను అందేటట్లు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌సి కాలనీ స్మశానవాటిక సమస్య పరిష్కరించాలి

విశాఖపట్నం : విశాఖపట్నం జిల్లా, వి.మాడుగుల మండలం, ఎం.కోటపాడు గ్రామ ఎస్.సి కోలనీ దళితులకు పెద్దేరు ఒడ్డున ఉన్న సర్వే నెం. 127/3 స్థలంను శ్మాసన వాటికగా తరాతరాల నుండి ఉపయోగించుకుంటున్నారు. ఇటీవల ఆ శ్మసాన వాటిక స్థలంను మా గ్రామంలో ఉన్న అగ్రవర్ణ వ్యక్తులు కొంతమంది ఆ శ్మసాన వాటికను ఆక్రమించుకున్నారు. దీనిని నివారించాల్సిన అధికార్లు కూడా నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. దాంతో కోవిడ్ సమయంలో అగ్రవర్ణాలు శ్మసాన వాటికను ఆక్రమించు కోవడం జరిగింది.

## యానాం సమస్యలు పరిష్కరించకపోతే
# మంత్రి పదవికి రాజీనామా : మంత్రి మల్లాడి



యానాం : యానాం ప్రాంత అభివృద్ధి, సంక్షేమ , ఉద్యోగుల తదితర సమస్యలు జూన్ 5 లోగా పరిష్కరించకపోతే 6వ తేదీన తన పదవికి రాజీనామా చేస్తానని పుదుచ్చేరి ఆరోగ్యశాఖా మంత్రి మల్లాడి కృష్ణారావు పుదుచ్చేరి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సోమవారం ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ యానాంకు సంబంధించి సుమారు 52 సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లానని మరి కొన్ని ఎల్ జి కిరణ్ బేడి వద్ద పెండింగ్ ఫైల్స్ గా ఉండిపోయాయని అన్నారు . ఇప్పటివరకు 2019 లో వచ్చిన వరదలకు సంబంధించి పరిహారం . ఇసుకకు సంబంధించి ఫైలుపై ఎల్టీ నిర్ణయం తీసుకోలేదని , యానాం శ్రీ భూసమేత శ్రీవేంకటేశ్వర ఆలయం నిర్మాణం , అంబేడ్కర్ విజ్ఞానమందిరంలో మౌళిక సౌకర్యాల కల్పన , సాంకేతిక విద్యాశాఖకు బదిలీ తదితర వాటి పై నిర్ణయాలు తీసుకోవాలన్నారు . 130 మంది సిఎఆర్ సిబ్బందిపై గతంలో కోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌ను అమలు చేయాలని, వారిని రెగ్యులర్ చేయాలన్నారు. ఎస్ఆర్ హెచ్ఎమ్ సిబ్బందికి పెంచిన రూ .10 వేలుకు సంబంధించి రూ. 13 కోట్లును విడుదల చేయాలని డిమాండ్ చేశారు . లింకింగ్ ఛానలకు సంబంధించి నీరు విడుదల, హౌసింగ్ బోర్డు సిబ్బందికి రూ 8 కోట్లు వేతనాల చెల్లింపు, జిఎస్ఎమ్ కాలేజికి అనుమతి, మాస్టర్‌ప్లాన్ అమలు, ఈ ఏడాది నిర్వహించిన ఫల పుష్ప ప్రదర్శన ఖర్చుల సొమ్ము విడుదల చేయాలని , విద్యాశాఖలో 17 నెలలుగా పనిచేస్తున్న ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి వేతనబకాయిలు విడుదల చేయాలని , 2019 నుంచి పనిచేస్తున్న 42 మంది ఆసుపత్రి సిబ్బందికి 14 నెలల జీతాలు విడుదల చేయాలని , ఓఎన్ఏసి నిధులు యానాంకు మాత్రమే ఖర్చు చేయాలని ఆ సొమ్ము ఆర్ఎ ఒ అకౌంట్ లో జమచేయాలని డిమాండ్ చేశారు . మత్స్యకారులు 7,969 మందికి ఈ నెల ఫింఛను విడుదల చేయాలని మున్సిపాలిటీ. పిటిడిసి, స్లమ్ క్లియిరెన్స్ శాఖ ఉద్యోగుల జీతాలు చెల్లించాలని, జిఎస్ పిసి 11 నెలలకు సంబంధించి వేటనష్టపరిహారం విడుదల చేయాలని బడ్జెట్ లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.



కరోనా విపత్తు కారణంగా ప్రజలు పడుతున్న ఇబ్బందులని గుర్తించి దక్షిణ నియోజకవర్గం 29వ వార్డ్ జగదాంబ జం. లో గల వై ఎస్ ఆర్ విగ్రహం దగ్గర ప్రగతి భారత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 29వ వార్డ్ ఆటో సోదరులకు నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన విశాఖ దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వీఎంఆర్డీఏ చైర్మన్ ద్రోణంరాజు శ్రీనివాస్ ..ఈ కార్యక్రమంలో 29వ వార్డ్ వైస్సార్సీపీ కార్పొరేటర్ అభ్యర్థి ఉరికిటి నారాయణరావు ,ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# కోవిడ్ -19 కేసుల వివరాలు

పెద్దాపురం : రాష్ట్రంలో గత 24 గంటల్లో 10,567 సాంపిల్స్ ని పరీక్షించగా 76 మంది కోవిడ్ 19 పాజిటివ్ గానిర్ధారింపబడ్డారు. 0 34 మంది కోవిడ్ నుండి కోలుకొని సంపూర్ణ ఆరోగ్యం తో డిశ్చార్జ్ చేయబడ్డారు. కోవిడ్ వల్ల కర్నూల్ లో ఇద్దరు మరణించారు. రాష్ట్రం లోని నమోదైన మొత్తం 3118 పాజిటివ్ కేసులకు గాను 2169 మంది డిశ్చార్జ్ కాగా,64 మంది మరణించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నవారి సంఖ్య 885. రాష్ట్రంలో కొత్తగా నమోదైన పాజిటివ్ కేసులలో నెల్లూరు లో 8 మంది కోయంబేడు (తమిళనాడు) నుంచి వచ్చారు. ఆరోగ్య సేతు ఆప్ ని ఇన్స్టాల్ చేసుకోవటం ఎలా : గూగుల్ ప్లేస్టోర్/ఆప్ స్టోర్ లో ఆరోగ్యసేతు ఆప్ నిడౌన్లోడ్ చేసుకొని ఇన్స్టాల్ చెయ్యండి. ఆ ఆప్ ని ఇన్స్టాల్ చేసిన తరువాత మీకు సౌకర్యవంతమైన లాంగ్వేజ్ ని సెలెక్ట్ చేసుకోండి. ఆప్ వాడేందుకు మీ ఫోన్ నెంబర్ ద్వారా రిజిస్టర్ చేసుకోండి మీ పేరు, వయసు మరియు ఇతర వివరాలు ఇచ్చి ఆప్ ఉపయోగిం చుకోవచ్చు. 104 టోల్ ఫ్రీ కు ఫోన్ చేసి కరోనా సంబంధించిన వైద్య సమస్యలు తెలుపవచ్చు. వై.ఎస్.ఆర్ టెలిమెడిసిన్ నెంబర్ 14410కు మిస్డ్ కాల్ ఇచ్చి ఫోన్ ద్వారా డాక్టర్‌తో సంప్రదించ వచ్చును.

# మా పార్టీ సోషల్ మీడియా కార్యకర్తలకు అండగా ఉంటాం

- గత పదేళ్లుగా మా పార్టీ గాంధేయ మార్గంలోనే నడుస్తోంది
- న్యాయస్థానాలు, చట్టాలపై మా పార్టీకి పూర్తి నమ్మకం ఉంది
- టీడీపీ సోషల్ మీడియా దుర్మార్గాలపై కేసులు పెడితే జైళ్లు సరిపోవు
- రాజ్యాంగ వ్యవస్థల్ని చంద్రబాబు భ్రష్టుపట్టించారు
- నిమ్మగడ్డ రమేష్ తనను తాను ఎస్ఈసీగా ఎలా నియమించుకుంటారు అడ్వకేట్ జనరల్ ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేదు
- ఎంపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి




విశాఖపట్నం: రాజ్యాంగ వ్యవస్థలను చంద్రబాబు భ్రష్టుపట్టించాడని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఆరోపించారు. 151 సీట్లతో గెలిచిన ప్రజా ప్రభుత్వాన్ని కాదని, కౌన్సిల్‌లో తనకున్న బలంతో ఏపీలో ప్రజాస్వామ్యాన్ని, పరిపాలన వికేంద్రీకరణ, దళితులకు అందాల్సిన సామాజిక న్యాయం అందకుండా చేస్తున్నాడన్నారు. విశాఖపట్నంలో ఎంపీ విజయసాయిరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. నిమ్మగడ్డ రమేష్ కుమార్ వ్యవహారంలో సుప్రీం కోర్టును ఆశ్రయిస్తామన్నారు. అడ్వకేట్ జనరల్ అడిగిన ప్రశ్నలకు నిమ్మగడ్డ రమేష్ సమాధానం చెప్పలేదన్నారు. నా పోస్టు నాకు ఇచ్చేయండి అంటూ తనకు తాను సుమోటోగా ఆర్డర్లు రాసుకుంటున్నాడన్నారు. ఏ ఆర్డర్ అయినా కూడా ప్రభుత్వం నుంచి రావాలని, ఓ అధికారి తనను తాను నియమించుకోవడం ఎక్కడా చూడలేదన్నారు. బహుశా ఇది నిమ్మగడ్డ రమేష్‌కే చెల్లుతుందేమోనని అభిప్రాయ వ్యక్తం చేశారు. యాక్సిస్ ఆఫ్ హీవిల్‌గా కనిపించడం లేదా అని నిమ్మగడ్డ రమేష్ కుమార్‌ను ప్రశ్నించారు. ఇటువంటి వ్యక్తుల బారి నుంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అన్ని రాజకీయ పార్టీల మీద, మనందరిపై ఉందని తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం మొత్తం ఈరోజుకు మొదట ఒక 49 మందికి, రెండో లిస్టులో 44 మందికి సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారికి నోటీసులు ఇవ్వడం జరిగింది. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి, పార్టీ కార్యకర్తలకు న్యాయం, చట్టం మీద అపారమైన నమ్మకం ఉంది. న్యాయస్థానాలను గౌరవించాం కాబట్టే అప్పట్లో కాంగ్రెస్ ప్రభుత్వం మా పార్టీపై దొంగ కేసులు పెట్టినా.. పార్టీ అధ్యక్షులను అరెస్టు చేసి 16 నెలలు జైల్లో పెట్టినా శాంతియుతంగా కోర్టుల్లోనే పోరాటం చేస్తున్నాం. కోర్టులపై ఎటువంటి దూషణలు, అసాంఘిక చర్యలు పాల్పడలేదు. మాకు కోర్టులపై ఉన్న విశ్వాసానికి ఇదొక్కటే చిహ్నం.

పదేళ్ల మా పార్టీ చరిత్రలో మేము గాంధేయ మార్గంలోనే నడిచాం. శాంతినే కోరుకుంటున్నాం. కానీ ఎవరైతే చట్ట వ్యతిరేకంగా.. చట్ట విరుద్ధంగా చర్యలకు పాల్పడుతున్నారో వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటాం. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలకు, మైనార్టీలకు అందరి ప్రయోజనాలను పరిరక్షించేందుకు పుట్టిన పార్టీ. ఆ వైపుగానే మా పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైయస్ జగన్ విధివిధానాలు కొనసాగుతాయి.

సోషల్ మీడియా కార్యకర్తలు, 2014 నుంచి 2019 వరకు గత ప్రభుత్వం పెట్టిన కేసుల్లో నలిగిపోయారు. నీతి కోసం, నిజాయితీ కోసం వీర సైనికుల్లా సోషల్ మీడియా సైనికులు పనిచేశారు. ఇప్పుడు కోర్టు నోటీసులు ఇచ్చి 49+44 మంది తప్పు చేశారనో.. చేయ లేదనో చెప్పడం లేదు. వీరిలో వైయస్ఆర్ సీపీ వారే ఉన్నారని చెప్పలేం. కొంతమంది తెలుగుదేశం పార్టీ వాళ్లు నా పేరుతోనే ఫేక్ ఐడీలతో ట్విట్టర్, ఫేస్‌బుక్‌లలో అకౌంట్లు క్రియేట్ చేసి మా పార్టీ అధ్యక్షులను దూషించారు.

వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి పనిచేస్తున్న వారు అయినా.. చేయకపోయినా వీరికి సపోర్టు చేస్తే కోర్టుల్లో ఎక్కడ కంటెమ్ట్ వస్తుందేమోనని భయపడే పరిస్థితుల్లో మేము లేము. గత ఐదున్నర సంవత్సరాలుగా ముఖ్యంగా సోషల్ మీడియా నేనే చూసుకుంటున్నా. మా కార్యకర్తలకు భరోసా ఇస్తున్నా. ఈరోజుకు ఒక కార్యకర్త అయినా కేసుల్లో ఇరుకున్నా.. వారికి అండగా ఉంటా. గతంలో దివంగత మహానేత వైయస్ రాజశేఖరరెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగానే తన అనుచరుడు అరెస్టు అయితే జైలుకు వెళ్లి మరీ చూసివచ్చారు. మా పార్టీకి చెందిన వారిని మేము దూరం చేసుకోం. అది పార్టీకి కార్యకర్తలకు ఉన్న సంబంధం. అలాగని కోర్టులను తప్పుబట్టడం లేదు. ఎవరైతే తప్పు చేశారో.. వారిని శిక్షించమనే మేము చెబుతాం.

మా పార్టీ సానుభూతి పరులు, నిజాయితీగా ప్రభుత్వాన్ని సమర్థించేవారు 99 శాతం సందర్భాల్లో టీడీపీ దుర్మార్గాలకు స్పందనగా, వారి కవ్వింపులకు సమాధానంగా పోస్టులు పెట్టారు. టీడీపీ కవ్విస్తేనే పోస్టులు పెట్టారు కానీ, మా వాళ్లు కవ్వించింది ఒక్క సందర్భం లేదు. న్యాయ వ్యవస్థను కించపరచాలన్న ఉద్దేశం, అభిప్రాయం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని ఏ ఒక్క కార్యకర్తకు లేదు. మాకు న్యాయవ్యవస్థపై అపారమైన నమ్మకం ఉంది.

గత పదేళ్లుగా టీడీపీ అరాచకాలకు శిక్షలు విధిస్తే ఇప్పుడు ఏరకంగా కేసులు పెట్టారో.. అదే రకంగా గత ఐదు సంవత్సరాలుగా టీడీపీ సోషల్ మీడియా కార్యకర్తలు ఇదే రకమైన పొరపాట్లు చేశారో.. వాటన్నింటిపై కేసులు పెడితే ఆంధ్రరాష్ట్రంలోని జైళ్ల సరిపోవు అని ఎంపీ విజయసాయిరెడ్డి అన్నారు.



రాజకీయ చాణిక్యుడు విశాఖ నగర మాజీ మేయర్, అనకాపల్లి మాజీ ఎంపీ సబ్బంహరికి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న సంఘ సేవకుడు, జై భారత్ నగర్ గ్రామ అధ్యక్షులు బొగ్గు శ్రీను



తన గురువు మాజీ ఎంపీ సబ్బంహరికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న పూజారి ఉదయ్ కుమార్

# పంటల ప్రణాళికపై సీఎం సమీక్ష



తాడేపల్లి: ఈ-క్రాపింగ్ మీద సమగ్ర విధివిధానాలను, ఎస్ఓపీలను వెంటనే తయారు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం పంటల ప్రణాళిక, ఈ-మార్కెటింగ్ ఫ్లాట్‌ఫాంపై క్యాంపు కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎం జగన్ మోహన్ రెడ్డి అధికారులకు కొన్ని మార్గదర్శకాలు చేశారు. ఆర్బీకే(రైతు భరోసా కేంద్రాలు)పరిధిలో ఏ పంటలు వేయాలన్నదానిపై మ్యాపింగ్ చేయాలన్నారు. జిల్లా, మండల స్థాయిల్లో అగ్రికల్చర్ సలహా బోర్డులను వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వైయస్సార్ రైతు భరోసాకేంద్రాన్ని యూనిట్‌గా తీసుకుని దాని పరిధిలో ఏయే పంటలు వేయాలన్నదానిపై పంటల ప్రణాళికను సిద్ధంచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏయే రైతు ఏ పంట వేస్తున్నారన్నదానిపై ఈ- క్రాపింగ్ కోసం విధివిధానాలను మరింత సమగ్రంగా తయారుచేసి, వాటిని వైయస్సార్ రైతు భరోసాకేంద్రాలు, గ్రామ సచివాలయాల్లో అందుబాటులో ఉంచాలని సీఎం ఆదేశించారు. మార్కెటింగ్ చేయలేని పంటలు వేస్తే రైతులు నష్టపోతారన్నారు. పంటల ప్రణాళికకు అనుగుణంగా విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని జగన్ ఆదేశించారు. రైతులు పండించిన పంటలను విక్రయించేందుకు ఈ-ప్లాట్‌ఫాంను కూడా సిద్ధంచేయాలని సీఎం జగన్ ఆదేశించారు.

# సుప్రీంను ఆశ్రయించిన ఏపీ సర్కార్




అమరావతి : రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పదవీ కాలాన్ని, సర్వీసు నిబంధనలను సవరిస్తూ జారీచేసిన ఆర్డినెన్స్‌ను హైకోర్టు రద్దుచేయడంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయ స్థానాన్ని ఆశ్రయించింది. రాష్ట్ర హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో సోమవారం పిటిషన్ దాఖలు చేసింది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వి. కనగరాజ్‌ను నియమిస్తూ ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులను కూడా హైకోర్టు రద్దు చేస్తూ తీర్పును వెలువరించింది. దీంతో న్యాయస్థానం తీర్పుపై సంతృప్తి చెందని ప్రభుత్వం... సుప్రీంకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించింది.

ఈ మేరకు న్యాయ నిపుణుల సలహాలను తీసుకుని తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీనిని త్వరలోనే విచారణ స్వీకరించే అవకాశం ఉంది.


## విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించిన
# సింహాచలం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ సంచయిత గజపతిరాజు



విశాఖపట్నం : సింహాచలం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ సంచయిత గజపతిరాజు సోమవారం విశాఖ శ్రీ శారదాపీఠాన్ని సందర్శించారు. తొలుత పీఠం ప్రాంగణంలో గల శ్రీ శారదా స్వరూప రాజశ్యామల అమ్మవారిని దర్శింతచుకని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశాఖ శ్రీ శారదా పీఠాధిపతులు జగద్గురు శంకరాచార్య సాంప్రదాయ శ్రీ శ్రీ శ్రీ స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారిని మరియు ఉత్తరపీఠాధిపతులు శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు గైకొన్నారు. లాక్ డౌన్ ఎత్తివేత, సడలింపులు నేపథ్యంలో సింహాచలం దేవస్థానం శ్రీ వరహాలక్ష్మీనరసింహస్వామి దర్శనం ఏర్పాట్లు, ఆర్థిక స్థితిగతులు, అంతర్గత ఆడిట్. ఆర్థిక భారం, అభివృద్ధి పనులు, న్యాయ విభాగాన్ని మరింత పటిష్ఠ పరిచే అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అదే సమయంలో దీర్ఘకాలికంగా పంచగ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్య పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలను స్వామిజీల ముందు ప్రస్తావించారు. ఇటీవల ట్రస్టు బోర్డు సమావేశములో పొందు పరిచిన అంశాలపై స్పష్టత ఇచ్చారు. ప్రధానంగా ఆర్థిక భారంతో సతమతమవుతున్న సింహాచల క్షేత్రానికి నిధులు సమకూర్చుకోవడానికి ఎటు వంటి చర్యలు చేపటాలో చర్చించారు. అదే సమయంలో దేవస్థానం శాశ్వత ఉద్యోగులకు జీతభత్యాలు మరియు ఆలయ నిర్వాహణ ఖర్చులు చెల్లింపు భద్రతను మరింత పెంచాల్సిన భాద్యత తమపై ఉందన్నారు. స్వామిజీల ఆశీస్సులతోనే దేవాలయాల సమస్యల పరిష్కార మార్గాలు సులభతరం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేసారు. ఛైర్మన్ సూచించిన ట్రస్టు బోర్డులో పొందుపరిచిన అనేక అంశాలపై చర్చలో స్వామిజీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసారు. స్వామిజీలను కలుసుకోవటం తనకు ఎంతో ఆనందంగా ఉన్నదని. ఎప్పటికప్పుడు స్వామిజీల సూచనలు సలహాలు అవసరమని నమస్కరించి వేడుకున్నారు. అనంతరం పీఠ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శానిటైజేషన్ మిషనరీని స్వామిజీలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సింహాచలం బోర్డు మెంబరు శ్రీ వారణాసి దినేష్ రాజ్, పీఠం ట్రస్టీ శ్రీ రొబ్బి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చాతుర్మాస్యనికి తరలి వెళ్తున్న స్వామిజీలను పెందుర్తి ఎం.ఎల్.ఏ శ్రీ అదీ రాజ్ మర్యాద పూర్వకంగా కలిసారు.

తరలి వచ్చిన బ్రాహ్మణ సంఘాలు

ఆంధ్రప్రదేశ్ పూరోహిత బ్రాహ్మణ సమేఖ్య ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బ్రాహ్మణులు సోమవారం పీఠానికి తరలివచ్చారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షులు శ్రీ యామిజాల నరసింహమూర్తి ఆధ్వర్యంలో అధ్యక్షుడు శ్రీ పోదిల నారాయణ మూర్తి, ముఖ్యసలహాదారుడు శ్రీ రామచంద్ర ఘణాపాటి తదితరులు బ్రాహ్మణులకోసం పీఠం చేస్తున కృషిని కొనియాడారు. పౌరోహిత్యాని బ్రాహ్మణుల కులవృత్తిగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని కోరుతూ స్వామిజీకి వినతి పత్రం అందజేసారు. అలాగే బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో ఉన్న పురోహితుల సంక్షేమం కోసం వ్యక్తిగత రుణాలను మంజూరు చేసే విధంగా కృషి చేయాలన్నారు. స్వామిజీల ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పురోహితుల బ్రాహ్మణ సమాఖ్య వెబ్ సైట్ లో ఇప్పటికే 8వేల మంది నమోదుకాగా లక్ష వరకు సభ్యులను నమోదుచేయటానికి ప్రక్రియ ప్రారంభించామన్నారు.






VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com